KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర

| | | | |
|---|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు |

బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 16



## గోకవరం బస్టాండు వద్ద జిల్లా స్థాయిలో..
## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

# మహనీయుడు అంబేడ్కర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** స్థానిక గోకవరం బస్టాండు వద్ద మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ ఎదురుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135 వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం గోకవరం బస్టాండు వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, నగర కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆ మహనీయునికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం పర్యటన సమయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇచ్చిన అద్భుత ప్రసంగాన్ని గుర్తు చేసుకున్నారు. చదువు ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగగలడని విశ్వసించిన బీఆర్ అంబేడ్కర్ జీవితాంతం విద్యను ఆయుధంగా ఉపయోగించారన్నారు. రోజుకు 18 గంటలు చదివే కృషి, కొలంబియా విశ్వ విద్యాలయం వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో విద్యాభ్యాసం ఆయన అంకితభావాన్ని తెలియజేస్తాయన్నారు. అంబేడ్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదని.. సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే విలువలను సమాజంలో స్థాపించేందుకు జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కీర్తించారు. ఆ మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు విద్యావంతులై.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించారన్నారు. ముఖ్యంగా నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. నేటి సమాజంలో సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించాలంటే విద్యే ప్రధాన సాధనమనే సత్యాన్ని అంబేడ్కర్ చాలా చిన్న వయస్సులోనే గ్రహించారన్నారు. ఆయన ఒక విద్యా తపస్వి అని, విదేశీ విశ్వ విద్యాలయాలలో అర్థశాస్త్రంలో పరిశోధనలు చేసి డాక్టరేట్ డిగ్రీ పొందిన తొలి భారతీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. విద్య మానవులను సమున్నతులను చేస్తుందని.. సమాజంలో మార్పులు, ప్రగతికి దారులు వేస్తుందని ఆయన బలంగా విశ్వసించారన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించే ఎవరికైనా - మిగతా వార్త 2లో





## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం

**- వేమగిరిలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి**

**- పాల్గొని ఘన నివాళులర్పించిన మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. కడియం మండలం వేమగిరి గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. "జోహార్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్" అంటూ నినదించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అగ్ని ప్రమాదాలపై
## అప్రమత్తం అవసరం

**అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 14 : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదం జరిగితే 100, 101, 108, 104 నెంబర్లకు తెలియజేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం అగ్ని మాపక కేంద్ర కార్యాలయంలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అప్రమత్తతతోనే అగ్ని ప్ర మాదాల నివారణ - మిగతా వార్త 2లో



## ప్రపంచ మేధావి అంబేద్కర్

**- 135వ జయంతిలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు, ఏప్రిల్, 14(మనసులో మాట)..** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి దిక్సూచి వంటి భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మహోన్నత వ్యక్తి అంబేడ్కర్

**కాకినాడ జిల్లాలో ఘనంగా డా.బీఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలలో కాంస్య విగ్రహానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రజా సంఘాల నాయకులు..**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన డా.బీ.ఆర్.అంబేద్కర్ భారత దేశానికి చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయనను ప్రతిష్టించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం - మిగతా వార్త 2లో



### రేపట్నుంచి సెన్సస్-2027
## స్వీయ లెక్కింపు

**- కార్యక్రమం విజయవంతానికి క్షేత్ర స్థాయిలో సమగ్ర ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** తూర్పు గోదావరి జిల్లాలో సెన్సస్-2027 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని, అదే సమయంలో ఈ నెల 16 నుంచి 30 వరకు స్వీయ నమోదులో ఆయా వర్గాల వారిని భాగస్వామ్యం - మిగతా వార్త 2లో

# అంబేద్కర్ ఆశయాలకి జగనే వారసుడు

## -వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు



రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆశయాలకు నిజమైన వారసులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజమండ్రి రూరల్ మాజీ కోఆర్డినేటర్ గిరజాల బాబు అన్నారు. ఆయన మంగళవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు జగన్ కి తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే అసలు నేత మీరేనని ఈ సందర్భంగా గిరజాల జగన్ తో చెప్పినట్లు గిరజాల బాబు తెలిపారు. మళ్లీ జగనన్న అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో ఉండే పేదల సమస్యలు తీరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కబడ్డీ.. కబడ్డీ.. కబడ్డీ

- క్రీడా సంబరంలో హోరాహోరీ పోరు -రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా సాగిన కబడ్డీ పోటీలు
- క్రీడల నిర్వహణ కోసం రూ. 1.5 లక్షల భారీ ఆర్థిక తోడ్పాటు అందించిన కంబాల శ్రీనివాసరావు
- నైపుణ్యం కనబరిచిన 85 మంది క్రీడాకారులకు ప్రత్యేక నగదు ప్రోత్సాహకాల పంపిణీ
- క్రీడా స్ఫూర్తి ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని స్పష్టం చేసిన బిజెపి ఎస్సీ మోర్చా
- విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాల అందజేతతో మిన్నంటిన క్రీడాకారుల ఉత్సాహం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని చారిత్రక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం క్రీడా శోభను సంతరించుకుంది. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ క్రీడాకారుల హోరాహోరీ పోరాటాల మధ్య అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ క్రీడా సంబరానికి విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొంతల సురేష్‌తో కలసి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించిన ఆయన, క్రీడల పట్ల తనకున్న మక్కువను చాటుకున్నారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీల నిర్వహణకు కంబాల శ్రీనివాసరావు రూ. 1.5 లక్షల విరాళాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, మైదానంలో విశేష ప్రతిభ కనబరిచిన 85 మంది ఉత్తమ క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున మొత్తం రూ. 85 వేల నగదు ప్రోత్సాహకాన్ని పంపిణీ చేసి వెన్నుతట్టారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి రాష్ట్ర స్థాయి వేదికలు గ్రామీణ, పట్టణ ప్రాంత యువతలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు దోహదపడ తాయన్నారు. క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ ముగింపు వేడుకలో బీజేపీ ఎస్సీ మోర్చా ప్రతినిధులు, రామసేన సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



### అగ్ని ప్రమాదాలపై

# అప్రమత్తం అవసరం

- మొదటి పేజీ తరువాయి సాధ్యమవుతుందన్నారు. అగ్నిమాపక శాఖాధికారులు బి శ్రీనివాసరావు, కె శ్రీనివాస రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కొప్పినిడి శ్రీనివాస్, మాగాపు ప్రసాద్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్, శేఖర్, ట్రాఫిక్ ఎస్సై కోనేటి రావు, అగ్నిమాపక శాఖాధికారులు పాల్గొన్నారు.

# రేపట్నుంచి సెన్సస్-2027 స్వీయ లెక్కింపు

- మొదటి పేజీ తరువాయిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రేపట్నుంచి (గురువారం) నుండి ప్రారంభమయ్యే స్వీయ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి వివరాలు తెలియ చేస్తూ, భారత దేశ జనగణన చరిత్రలో తొలిసారిగా స్వీయ నమోదు సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజలు, వివిధ విభాగాలకు చెందిన వారు ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ-పోర్టల్ ద్వారా ఈ నెల 16 నుండి 30 వరకు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల అవగాహనా ప్రచార కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఈ ప్రచారంలో ప్రతి రోజు వేర్వేరు రంగాలకు చెందిన వ్యక్తులు, సమూహాలకు చెందిన వారిని చేరుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమ ముఖ్యాంశాలతో కూడిన షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ప్రముఖ వ్యక్తుల ద్వారా స్వీయ లెక్కింపును ప్రారంభించి, మీడియా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమైనదని, ఎవరిపైనా బలవంతం చేయరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఈ జాతీయ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

# మహనీయుడు అంబేద్కర్



- మొదటి పేజీ తరువాయి అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తి అని కమిషనర్ అన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదువుకుని ఆయన భావజాలాన్ని అర్థం చేసుకోవాలన్నారు. స్త్రీ విద్య మొదలుకుని అనేక సంస్కరణలకు ఆనాడే ఆయన పునాదులు వేశారన్నారు. ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాయంటే అంబేద్కర్ రాజ్యాంగ రచనా నైపుణ్యం ఎంతటిదో అర్థమవుతుందన్నారు. మానవాళి ఉన్నంత వరకు ఆ మహనీయుడిని స్మరించుకూనే ఉంటామని.. అంబేద్కర్ భావజాలాన్ని సమాజంలోకి మరింత బలంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత నేటితరమైన మనపైన ఉందన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ.. బడుగు, బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించడానికి కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని మాట్లాడారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం సందీప్, ఆర్డీవో ఆర్ శివ రాముడు, కోరుకొండ చిరంజీవ, తాళ్యూరు బాబు రాజేంద్ర ప్రసాద్, జార్జి ఆంటోనీ, మున్సిపల్ ఉద్యోగులు, వివిధ సంఘాల, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి అంబేద్కర్



- మొదటి పేజీ తరువాయి జిల్లాలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి న్యాయ శాఖామంత్రి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఇంద్రపాలెం కూడలి వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణం శాసన సభ్యులు వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కాకినాడ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ వివిధ ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు కేక్ పంచుకొని తింటూ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ డా.బీఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను మన దైనందిన జీవితంలో ప్రతిరోజు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే కేవలం ఆయన చేసిన కృషి వలననే అని ఆయన తెలిపారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం నేటి వరకు మన దేశాన్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందనడంలో తనకు ఎటువంటి అప నమ్మకం లేదని అంత గొప్ప రాజ్యాంగం దేశానికి అందించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరు మాట్లాడుతో 1891 మహారాష్ట్రలో జన్మించిన డా.బిఆర్.అంబేద్కర్ మనదేశంలో జన్మించకపోతే దేశ ప్రజల మధ్య అసమానతలు అలానే ఉండిపోయేవని పేర్కొన్నారు. చదువుతోనే మనలోని అసమానతలు తొలగిపోతాయని బలంగా నమ్మిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కాకినాడ పట్టణం శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ డా.బీఆర్.అంబేద్కర్ ఆదర్శవంతమైన నాయకుడిని పేర్కొన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం కారణంగానే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డీడీ ఎం.శోభరాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎస్సీ ఎస్టీ ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## జిల్లా కలెక్టరేట్‌లో అంబేడ్కర్ కు ఘన నివాళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాతగా అంబేడ్కర్.. దేశానికి, సమాజానికి అందించిన అమూల్య సేవలను అధికారులు స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు చేసిన ప్రయత్నాలను గుర్తు చేస్తూ, ఆయన ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బొమ్మూరు గిరిజన సంక్షేమ వసతి గృహం విద్యార్థినులు దేశభక్తి గీతాలాపన, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతా రామమూర్తి, కె.ఆర్.ఆర్.సి ఎస్‌డీసీ కే భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, కలెక్టరేట్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపట్నుంచి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రారంభం

**– కమిషనర్ రాహుల్ మీనా**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** జనగణనలో భాగంగా పౌరులు తమ ఇంటి వివరాలను స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సువర్ణ అవకాశాన్ని 'సెల్ఫ్-ఎన్యుమరేషన్' విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగ, వ్యాపార రీత్యా వేరే ప్రాంతాలలో నివసిస్తున్న వారికి ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ ఎంతగానో ఉపయోగకరమన్నారు. ఇందుకోసం ఈ నెల 16 నుంచి 30 వరకు se.census.gov.in అనే పోర్టల్ లో మీమీ మొబైల్ నెంబర్‌తో లాగిన్ అయి కుటుంబ వివరాలను తెలుగు సహా పలు భాషల్లో నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు. మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని.. ఆ వివరాలన్నీ నమోదు చేసిన తర్వాత మొబైల్ లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడీ వస్తుందన్నారు. ఈ ఐడీని మే 1 నుంచి 30 వరకు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ కు ఇవ్వాలని.. వారు ఆ వివరాలను పరిశీలించి సెన్సస్ లో సమర్పించడం జరుగుతుందన్నారు. పోర్టల్ లో వ్యక్తిగత నమోదు సమయంలో ఎవరైనా వివరాలు పొరపాటుగా నమోదు చేస్తే.. గణాంక సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు చెప్పి సరిచేసుకోవచ్చన్నారు. ప్రజలు వివరాలు తెలిపితే చాలని.. వాటికి ఎటువంటి ఆధారాలు సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. మీ మొబైల్ ద్వారా ముందే వివరాలు నమోదు చేయడం వల్ల సిబ్బందికి, మీకు అమూల్యమైన సమయం ఆదా అవుతుందన్నారు. స్వయంగా నమోదు చేయని వారి వివరాలను ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సేకరిస్తారన్నారు. కనుక దేశ భవిష్యత్తు ప్రణాళికలకు పునాది అయిన ఈ జనగణనలో నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

### నగరపాలక సంస్థ కార్యాలయంలో..

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135 వ జయంతి వేడుకలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** స్థానిక రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కమిషనర్ రాహుల్ మీనా తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం: కలెక్టర్ కీర్తి చేకూరి..**

**బిఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు: కమిషనర్ రాహుల్ మీనా..**

మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దశ దిశ నిర్దేశించిన బాబా సాహెబ్ అంబేడ్కర్ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నివాళులు అర్పించారు. డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని ఆ మహనీయుని విగ్రహానికి కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1944 లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ను సందర్శించారని గుర్తుచేశారు. రాజమహేంద్రవరం నగర పాలక చరిత్రలో బిఆర్ అంబేడ్కర్ ఉండటం మనకు దక్కిన గొప్ప అదృష్టమన్నారు. 1947 లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అందరూ సంతోషపడుతున్న సమయంలో.. మన దేశానికి సామాజిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా ముఖ్యమని భావించి, ఆ దిశగా అడుగులు వేసిన వ్యక్తి డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ అన్నారు. ప్రతి ఒక్కరికీ అన్ని హక్కులను కల్పించే విధంగా, సమాజ అభివృద్ధి కొరకు ఆయన మేధాశక్తితో చక్కని రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విద్య వల్లనే సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించవచ్చని బలంగా నమ్మి.. స్త్రీ విద్యకు విశేషంగా కృషి చేశారన్నారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని.. అలాగే అందరూ సమానమనే భావన ప్రతి ఒక్కరిలోనూ కలగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు. కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించారన్నారు. ఆయన రాసిన పుస్తకాలు, ఆధునిక సమాజానికి అంబేడ్కర్ చేసిన సేవ అనన్యమైనదని అన్నారు. ప్రభుత్వం అందిసున్న పాలన, పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు, సూత్రాలే ముఖ్య కారణమన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగి ఉందని కితాబిచ్చారు. ఆ మహనీయుని మార్గదర్శకాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆర్ శివ రాముడు, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకట రమణ, డిప్యూటీ డైరెక్టర్ (అమృత్) రామారావు, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈ మదర్సా అలీ, అకౌంటెంట్ నాగమణి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేడ్కర్ కు అర్బన్ జిల్లా కాంగ్రెస్ నేతల ఘన నివాళి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేడ్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రముఖులు పార్లమెంట్ కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు, సామాజిక న్యాయం స్థాపనకు ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు. రాజ్యాంగ రూపకర్తగా ఆయన చూపిన దూరదృష్టి భారతదేశ ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిందని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో అంబేడ్కర్ ఆశయాల ప్రాముఖ్యత మరింత పెరిగిందని, ముఖ్యంగా యువత ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని అతిథులు పిలుపునిచ్చారు. విద్య, క్రమశిక్షణ, కృషి అనే మూడు మూల సూత్రాలను అనుసరించి యువత దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. సమానత్వం, సౌహార్థం, మానవత్వం వంటి విలువలు సమాజ నిర్మాణానికి అవసరమని వివరించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బెజవాడ రంగా, జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ రాజశేఖర్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సిందియా రాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు మోత శారదా, బర్రె సుబ్రహ్మణ్యం, సాక పుల్లారావు, ఏళ్ళ వీర భద్రరావు, అర్బన్ బీసీ సెల్ చైర్మన్ తాడి సూరిబాబు, లలిత, అంజలి, హర్షిత్ పాల్గొన్నారు.

### కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు మార్గదర్శకుడైన భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాకినాడ సిటీ శాసనసభ సభ్యులు వనమాడి కొండబాబు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, కాకినాడ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బి.ఆర్. అంబేద్కర్ 135వ.జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల

నిడదవోలు (మనసులో మాట)ఏప్రియల్ 14. భారత రాజ్యాంగ రూపకర్త డా. బీఆర్ అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణం సంత మార్కెట్ చేర్చి పేటలో గల బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కూటమి నాయకులు,మండలాల పార్టీ అధ్యక్షులు,దళిత నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకన్న ఆలయంకి

## రూ. 50 వేలు విరాళం



కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 14.. కోనసీమ తిరుమలగా పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి, చించినాడ యలమంచిలి గ్రామానికి చెందిన ముదునూరి వెంకటలక్ష్మి పతి రాజు కుటుంబ సభ్యులు రూ.50 వేలు 116 విరాళాన్ని చైర్మన్ ముదునూరి వెంకటరాజు కు అందజేశారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామి చిత్రపటం అందజేశారు.

### వానపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## 136వ జయంతి వేడుకలు



**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోటిపల్లి దామోదర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి దీనికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ముఖ్యఅతిథిగా పాల్గొని,కొత్తపేటలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, అనంతరం వానపల్లి గాంధీనగర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రముఖ దళిత నాయకులు ఉండ్రాజవరపు సత్యనారాయణ ప్రధాన వక్తగా అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి వివరిస్తూ అలాగే ఆయన అప్పటి సమాజంలో ఉన్న అస్పృశ్యత అంటరానితనం నిరక్షరాస్యత పోవడం కోసం అనేక పోరాటాలు చేసి ఆత్మగౌరవం నిలబెట్టిన మహా నాయకుడనీ, అనేక కష్ట నష్టాలు బాధలు అనుభవించి ఉన్నత విద్యలు పూర్తచేసుకొని భారతదేశానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని రచించి అందించారనీ ఇవాళ మనం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ , అభివృద్ధి ఫలాలు ఆయన ముందు చూపుతో రచించిన రాజ్యాంగ ఫలాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ నాయకులు బళ్ల మూలాస్వామి, యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి పాలూరి జయప్రకాష్ నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి రఘురాం వేణుగోపాల్,మైనారిటీ మోర్చా నాయకులు అజ్జరపు సత్యనారాయణ కంచుస్తంభం సతీష్, తరిట్ల శివరామకృష్ణ దళిత నాయకులు బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం



**కొత్తపేట (మనసులో మాట)ఏప్రిల్ 14..** అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. అనంతపురం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, మహా మేధావి, దార్శనికుడు, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని, గొప్ప ప్రజాస్వామ్యాన్ని అందించిన జాతిరత్నం డా.బి.ఆర్. అంబేద్కర్. మహనీయుడు అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయాల బాటలో తెలుగుదేశంపార్టీ పని చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్మాణంలోనే అంబేద్కర్ ఆశయాల సాధన ఉంది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు బి.ఆర్.అంబేద్కర్ తనకు ఆదర్శం అని చాటి చెప్పారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అనే ఎన్టీఆర్ ప్రభోదం అంబేద్కర్ స్ఫూర్తి నుండి వచ్చిందే. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఎన్టీఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్కు భారతరత్న అవార్డు ప్రకటించారు. పార్లమెంటు హాల్లో డా.అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి గౌరవించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కోసం అంకితభావంతో కృషి చేస్తోంది. కె.ఆర్. నారాయణను రాష్ట్రపతిగా, బాలయోగిని లోక్సభ స్పీకర్ గా, ప్రతిభాభారతి శాసనసభ స్పీకర్ గా నియమించిన ఘనత తెలుగు దేశం పార్టీది అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ 42 సిఫార్సులను యధాతథంగా ఆమోదించడం,. ఎస్సి, ఎస్టి అత్యాచారాల నిరోధానికి, కేసుల సత్వర పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులు, 23 స్పెషల్ కోర్టులను మంజూరు చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దళిత ఉద్యోగులకు ప్రమోషన్లు, సక్రమంగా సబ్ ప్లాన్ నిధుల వినియోగం, దళిత కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పన, సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి అనేక చర్యలను తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టింది అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలు అందరికీ గుర్తుండేలా తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని అమరావతిలో 125 అడుగుల విగ్రహ నిర్మాణం చేపట్టిందని, తెలుగు దేశం పార్టీ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆకుల రామకృష్ణ,జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, చిలువూరు సతీష్ రాజు,పలువురు నేతలు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### - వేడుకల్లో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 14..** ఆ మహనీయుని ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి. వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు కలిసి రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనసీమ ముఖద్వారం వద్ద ఆయన జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరాకాలనీ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .కొత్తపేట రెడ్డప్ప పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కప్పల శ్రీధర్, సాక ప్రసన్నకు మన్యంభాను నాయకులు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తణుకులో అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు,(మనసులో మాట), ఏప్రిల్ 14:** నవ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు తణుకు నియోజకవర్గంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణమంతా నీలి రంగు జెండాలతో, బాబాసాహెబ్ నామస్మరణతో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలలో పాల్గొని బాబాసాహెబ్కు ఘన నివాళులర్పించారు.

**మున్సిపల్ కార్యాలయం వద్ద ఘన నివాళులు:**

ముందుగా తణుకు మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దేశ భవిష్యత్తును మార్చిన మహనీయుని సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

**13వ వార్డులో ఉత్సాహభరిత వాతావరణం:**

అనంతరం పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే విచ్చేశారు. స్థానిక కూటమి నాయకులు, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జై భీమ్ నినాదాల మధ్య వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పలు కీలక విషయాలను ప్రస్తావించారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితమైన వ్యక్తి కాదు; ఆయన యావత్ భారత జాతి గర్వించదగ్గ ప్రపంచ మేధావి అన్నారు.

చదువు ద్వారానే అణగారిన వర్గాల తలరాతలు మారుతాయని నమ్మిన బాబాసాహెబ్, నేటి తరం యువతకు గొప్ప స్ఫూర్తిప్రదాత అంటూ

ప్రతి పేదవాడికి న్యాయం జరగాలని, సామాజిక అసమానతలు తొలగిపోవాలని ఆయన కలలుగన్నారనీ, ఆ ఆశయ సాధన కోసమే మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందనీ, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యులకు కూడా ఉన్నత పదవులు దక్కుతున్నాయని ఆయన గుర్తు చేస్తూ కూటమి నాయకుల సంఘీభావం మరువలేనిదని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అంబేద్కర్ విగ్రహాలను విద్యుత్ దీపాలతో, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించడం తో స్థానికులలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి.

ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ వేడుకల్లో మునిసిపల్ కమిషనర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, దళిత సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా మనసులో మాట దినపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

---



గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ సిబ్బంది చేతుల మీదుగా మనసులో మాట దినపత్రికను ఆవిష్కరించిన దృశ్యం

---



కాజులూరు నీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు కృష్ణ చైతన్య , ఉప్పుమిల్లి నామవానిపాలెంఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి చేతుల మీదుగా మనసులో మాట దినపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

---



కోరింగ ఎస్సై పి. సత్యనారాయణ రెడ్డి మనసులో మాట పేపర్ను ఆవిష్కరించారు..

---



మనసులో మాట తెలుగు దినపత్రికను అందుకున్న కొత్తపేట తాసిల్దార్ వై. రాంబాబు.

---



మనసులో మాట దిన పత్రికను కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ అందజేయడం జరిగింది. మనసులో మాట పత్రికను అందుకున్న డి.ఎస్.పి దినపత్రికను చూసి ఇన్ని పేజీల ఇంత సమాచారం ఇవ్వడం చాలా అరుదుగా ఉంటాయన్నరు. ప్రజలకు చెరువుగా మరింత అభివృద్ధి చెందాలన్నారు.

# మానవాళి ఉన్నంత వరకు అంబేడ్కర్ ఆరాధ్యులే

**- అంబేడ్కర్ కు నివాళులర్పించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- నగరంలో 2000 బైక్‌లతో భారీ ర్యాలీ - రెల్లిపేటలో అంబేడ్కర్... జోగేంద్రనాథ్ మండల్ రెడ్డి విగ్రహాలు ఆవిష్కరణ**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** "మానవాళి ఉన్నంత వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత ప్రజల ఆరాధ్యుడిగానే నిలుస్తారని... ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలబడటానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే" అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం బస్టాండు సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. కులాలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా ప్రేమించబడుతున్న ఏకైక మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని అంబేద్కర్ చెప్పిన సందేశం నేటికీ అనుసరణీయమని, ప్రతి యువకుడు ఆయన రచనలు చదివి ఆశయాలను అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ పేరు చెప్పుకుని సమాజంలో చిచ్చు పెట్టే రాజకీయాలకు ప్రజలు తావివ్వరని, అంబేద్కర్ అందరి వాడని, ఏ ఒక్క వర్గానికో పార్టీకో పరిమితమైన నాయకుడు కాదని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారి అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.

**2000 బైక్‌లతో భారీ ర్యాలీగా క్వారీ సెంటర్‌కు...**

గోకవరం బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుమారు 2000 బైక్‌లతో దేవీచౌక్, కంబాల చెరువు మీదుగా భారీ ర్యాలీగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ క్వారీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, దళిత నాయకులు తదితరులతో కలిసి నివాళులర్పించారు.

**రెల్లిపేటలో విగ్రహాల ఆవిష్కరణ... పేద విద్యార్థికి ఆర్థిక సహాయం..**

స్థానిక రెల్లిపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు, రెల్లి జాతి ముద్దుబిడ్డ, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు జోగేంద్రనాథ్ మండల్ రెల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఇటువంటి చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు. కాగా మంగళగిరిలో ఫైనల్ ఎంబీబీఎస్ చదువుతున్న 15వ డివిజన్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ముత్యాల రాజారాం కుమారిడి చదువు నిమిత్తం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిబుల్ ట్రస్టు తరపున రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు నిర్ణయం తీసుకున్న అనంతరం రెల్లి జాతి అభ్యున్నతి కోసం కృషి చేసిన జోగేంద్రనాథ్ మండల్ వారిని కూడా స్మరించుకోవాలని కొందరి సూచన మేరకు ఆయన విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జోగేంద్రనాథ్ మండల్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్న మనం వారి అడుగు జాడల్లో నడుస్తూ జాతి ఐక్యత, అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులు మరణించినా, రిటైర్ అయినా వారి కుటుంబాలకు న్యాయం జరగలేద న్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మరణించిన లేదా రిటైర్ అయిన 67 మంది కార్మికుల స్థానాల్లో కొత్తగా కార్మికులను నియమించడం జరుగుతోందన్నారు. మొదటి దశలో 30 మంది కుటుంబ సభ్యులకు త్వరలోనే అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించబోతున్నా మన్నారు. తదుపరి దశలో మరో 37 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కుటుంబ పోషణ కోల్పోయిన వారికి ఉద్యోగ భరోసా ఇవ్వడం తమ బాధ్యతన్నారు. ప్రజల మేలు కోసం నిజంగా ఎవరు ఆలోచిస్తున్నారో ప్రజలు గమనించాల ని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. చివరగా "జై భీమ్" నినాదాలతో అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో వేలాదిగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చిన్నరాజు, నాయకులు రాచపల్లి ప్రసాద్, మొకమాటి సత్యనారాయణ, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, నీలాపు వెంకటేశ్వరరావు, దుత్తరపు గంగాధర్, బేసరి చిన్ని, బొర్రా చిన్ని, ఈతలపాటి రవి, కవులూరి వెంకటరావు, రాయి అప్పన్నబాబు, కానేటి ప్రభుదాసు, కానేటి కృపామణి, జాకీ, కె శ్యామల, అజ్జరపు రమేష్, మోతా నాగలక్ష్మి, మోతా పండు, బూరా రమణ, బూరా కల్పన, శ్యామ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## వాకలపూడి లో సిఐటియుసి ఆధ్వర్యంలో...

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా వేడుక...

**లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం - నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి**

**- 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి**




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాకినాడ రూరల్ వలసపాకల సెంటర్ నుండి వాకలపూడి అంబేద్కర్ విగ్రహం వరకు సిఐటియు పరిశ్రమ కార్మికులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లౌకిక రాజ్యాంగం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్మిక శాఖ, న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికులకు 8 గంటలు పని విధానం, కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పోరాడిన వ్యక్తి అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం దారుణం అన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కనీస వేతనం 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు ఏ.వీ కృష్ణాజి, అబ్బాస్, రామకృష్ణ, రాంబాబు, శ్రీను, రాజు, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, జి. శ్రీను, రాంబాబు, జోసెఫ్, సింహాద్రి, ఆదర్శ కార్తిక్, రాజు పాల్గొన్నారు.



### భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వన్ టౌన్ సిఐ నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది మరియు విచ్చేసిన అతిథులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి, సిబ్బంది ఘనంగా నివాళులు



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** డా. బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి మరియు సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఆయన చూపిన సమానత్వం, న్యాయం మరియు సామాజిక సమగ్రత మార్గాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్, మేనేజర్, అకౌంట్స్ ఆఫీసర్ మరియు అధికారులు మాట్లాడుతూ, డా. అంబేద్కర్ ఆలోచనలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సిబ్బంది అందరూ ఆయన ఆశయాలను ఆచరించేందుకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

## రాజ్యాంగ శిల్పి అంబేద్కర్

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భీమవరం అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అంజిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కేవలం ఒక న్యాయవాదిగానో, రాజ్యాంగ నిర్మాతగానో మాత్రమే కాకుండా ఒక గొప్ప సంఘ సంస్కర్తగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ నిలిచిపోయారని, ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అని అన్నారు. కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏ వీరయ్య, కారుమూరి సత్యనారాయణ మూర్తి, యలమంచిలి శ్రీనివాస్, కాపా అమర్ బాబు, పి అమూల్య రావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు..

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు వైసీపీ నేతల ఘన నివాళి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఆయన అందరికీ స్ఫూర్తి దాయకం అని, ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ఉన్నత విలువలతో నడవాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా చెల్లుబోయిన వేణు పలు ప్రాంతాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో హాజరయ్యారు. తొలుత బొమ్మూరు వైసీపీ కార్యాలయంలోను, చీర రాజు గారి ఆధ్వర్యంలో మోరంపూడి జంక్షన్ నందు, విప్పర్తి ఫణి -బడుగు చిన్ని గార్ల ఆధ్వర్యంలో వేమగిరి గట్టు వద్ద, మోర్త పావన మూర్తి ఆధ్వర్యంలో దవలేశ్వరం ఇరిగేషన్ ఆఫీస్ వద్ద, తలారి ప్రసాద్ ఆధ్వర్యంలో దవలేశ్వరం బస్ స్టాండ్ సెంటర్ లోను..ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పీఏసీ సభ్యుడు ఆకుల వీర్రాజు, మాజీ రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శులు గోందేశీ శ్రీనివాసరెడ్డి, నక్క రాజు బాబు, చీకరుమిల్లి చిన్నా, అంగాడ సత్యప్రియ, పెయ్యల రాజేష్, చాప రాజా, ముద్దాల అను, రుఖియా సయ్యద్, బొప్పన సుబ్బారావు, రేలంగి సత్యనారాయణ, వేముల ఏసుబాబు, సిరసపల్లి శంకర్రావు, సుందరపల్లి అనిల్, లాయర్ శ్రీను,చొల్లంగి సత్య గిరి,ఓదురి రామకృష్ణ,దాసరి ధర్మ, కట్టా జమిందార్, గూటం రాజు, ముత్యాల జాన్, నంబూరి రవి, షట్టర్ భాష, ఇబ్రహీం భాష, యేజ్జల రాంబాబు, ఆరిగేలా హరీష్, లోకేష్, రేలంగి సతీష్, పితాని హరికృష్ణ, విప్పర్తి కుమార్, గోలి దేవకుమార్, సాధనాల శివ, పేపకాయల చంటి, దేవదాసు గోపి, మేరప రమేష్, ఎన్ వీ శేఖర్, చింతపర్తి రాంబాబు, అరుగుల రమణ, కామిరెడ్డి పెద్దకాపు, బీదం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తణుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**తణుకు (మనసులో మాట), ఏప్రిల్ 14:** తణుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తణుకు మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ దిర్శిపో రామకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి రక్షణ కవచమని ఆయన పేర్కొన్నారు. కొంతమంది రాజ్యాంగాన్ని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చుక్కాకుల వరలక్ష్మి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లిపూడి లక్ష్మి, మండల అధ్యక్షులు పెనుమెత్స రామకృష్ణం రాజు, మాజీ కౌన్సిలర్ దిర్శిపో శాంతారావు, పట్టణ ఉపాధ్యక్షులు నక్క లోవరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన సేవలు సామాజిక న్యాయ సాధనకు మార్గదర్శకమని వక్తలు పేర్కొన్నారు.

# భీమవరం డిపో లో అంబేద్కర్ 135 వ జయంతి మహోత్సవం




**భీమవరం, (మనసులో మాట) ఏప్రియల్ 14 :** పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం డిపో నందు ప్రపంచ మేధావి,విశ్వ భూషణ నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి మహోత్సవం జిల్లా ప్రజా రవాణా అధికారి సప్పా గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరినీ పశ్చిమ గోదావరి జిల్లా పి.ఓ గీతావాణి వేదిక పైకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా రవాణాధికారి ఎస్.గిరిధర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. నర్సాపురం, తణుకు, తాడేపల్లిగుడెం, భీమవరం డిపో ఉద్యోగులు అధిక స్థాయిలో హాజరు అయ్యారు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎస్.సి,ఎస్.టి జిల్లా నాయకులు, ఎంప్లాయిస్, ఎన్.ఎం. యూ,ఎస్ డబ్ల్యు ఎఫ్ యూనియన్ నాయకులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డి.పి.టి. ఓ ఆఫీస్ ఉద్యోగులు, భీమవరం, నరసాపురం అసిస్టెంట్ మేనేజర్స్, భీమవరం డిపో ట్రాఫిక్, గ్యారేజి సూపర్ వైజర్లు,ఆఫీస్ స్టాఫ్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమము చాలా ఘనంగా జరగటానికి భీమవరం విచ్చేసిన వారందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# సమ సమాజ స్థాపనకై పోరాడుదాం - పిడియస్‌యు విజృంభణ




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** సామాజిక విప్లవకారుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జగ్గంపేట ఎస్సీ పేటలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం టవిజృంభన ఊఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ ఈరోజు అంబేద్కర్ ను కేవలం రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే చూడటం ఆయన చేసిన త్యాగాలపై అన్యాయం చేయడమే.అస్పృశ్యత అనే అమానుష వ్యవస్థలో జన్మించి,నీళ్లకు కూడా హక్కు లేకుండా జీవించిన స్థితి నుండి ప్రపంచ స్థాయి విద్యనుసంపాదించి,అణగారిన ప్రజలకు గౌరవం కోసం పోరాడిన మహానుభావుడు ఆయనని అన్నారు. అధికారాల కోసం కాదు సమానత్వం కోసం పోరాడాడు. పదవుల కోసం కాదు మనిషిగా జీవించే హక్కు కోసం నిలబడ్డాడు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కందరాడ చంద్రావు, అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు, జాన్, రమేష్, నూకరాజు, మెర్సి, వీరలక్ష్మి, రంజిత, దినేష్, దీపక్, మున్నా, గంగాధర్, జ్ఞానరాజు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ప్రపంచ మేధావి

## - కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వమే పునాదిగా ఒక వర్గానికో, ప్రాంతానికో పరిమితమైన నాయకుడు కాదని ఆయన ప్రపంచ స్థాయి మేధావిగా  కుల వివక్షత నిర్మూలన, స్త్రీ సాధికారత,  అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి అనన్య సామాన్యమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు భారత రాజ్యాం గ నిర్మాత భారతరత్న డాక్ట ర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్  కాంస్య విగ్రహా నికి  పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నా మన్నారు. సమాజంలో మానవ హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన అంబేద్కర్ ఆదర్శాలను గుర్తుచేసుకుని నేటి యువతకు ఆయన  రచనలు, సామాజిక సంస్కరణల పట్ల  అవగాహన పెంపొందించి సామాజిక న్యాయం, సమానత్వ విలువల దిశగా ప్రేరణ పొందాలన్నారు . ఎస్సీ ఎస్టీల లతో పాటు ఇతర వెనుక బడిన వర్గాల పిల్లల విద్యా సాధన, అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సామాజిక ఆర్థిక సంరక్షణ కార్యక్రమాలు సమర్థంగా, పారదర్శకంగా అమలయ్యేలా జిల్లా యం త్రాంగం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని ఈ జ్యోతిలక్ష్మి దేవి ఏవో కే కాశీ విశ్వేశ్వర రావు డి రత్నకుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా  రాజ్యాంగ నిర్మాత

# అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఎటపాక(మనసులో మాట )ఏప్రిల్ 14:** పోలవరం  జిల్లా ఎటపాక మండలం లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎటపాక మండలం లోని టీడీపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరావు, జనసేన మండల అధ్యక్షులు  మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అంబేద్కర్ విగ్రహానీకీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యతపై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, దళితుల సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు.

# దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

**- పూలే భావజాలాన్ని ఆకళింపు చేసుకోవాలి -ఘనంగా పూలే శత జయంతి సంవత్సర వేడుకలు ప్రారంభం**

**- బీసీ, ఎస్సీ వర్గాలు సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి చెందాలి - రాష్ట్రస్థాయి సదస్సులో సూరజ్ మండల్ యాదవ్, బీఎస్ రాములు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** బీసీలు అభివృద్ధి చెందాలంటే తప్పని సరిగా కేంద్ర ప్రభుత్వం కులగణన జరిపించాలని పలువురు వక్తలు సూచించారు. పూలే సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నయనాల కృష్ణారావు అధ్యక్షతన పూలే ద్విశత జయంతి వేడుకలు, 199వ జయంతి సందర్భంగా పూలే అంబేద్కర్ భవనంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. తొలుత మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాజమండ్రిలో బామ్సెఫ్, పూలే సామాజిక చైతన్య వేదిక సంస్థలు గత 3 దశాబ్దాలుగా చేసిన కృషి ఫలితంగా బీసీలు ఎదిగారని, చట్ట సభలలో ప్రవేశించారని అన్నారు. జనసేన నగర ఇన్చార్జి అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభమైంది. బీపీ మండల్ మనుమడు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో బీసీలకు, కేంద్ర ప్రభుత్వం, సంస్థలలో రిజర్వేషన్లు అమలు జరిగి 3 దశాబ్దాలు దాటినా కేంద్రంలో నామ మాత్రపు ప్రాతినిథ్యం కూడా లేదని అన్నారు.  బీసీలు పూలే సిద్ధాంతాన్ని ఆచరించడం ద్వారానే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని, పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవా లని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు బీసీలకు వ్యతిరేకంగా ఉన్నాయని బీసీలు గమనించాలని కోరారు. బీసీలకు కులగణన కేంద్ర ప్రభుత్వం చేయడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా బీసీలంతా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, కులగణన జరిగేలా చూడాలని హితవు పలికారు. మరో వక్త, సీనియర్ బహుజన నాయకుడు, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ బీఎస్ రాములు మాట్లాడుతూ బీసీలు అందరూ వెనుకబాటు తనాన్ని వదులుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా ఎదిగి ఒకే తాటిపైకి రావాలని, ఐకమత్యం తో కలసి పనిచేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో దామాషా అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఇండిపెండెంట్ జర్నలిస్టు మలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ అసలు కులం, దాని పుట్టుక గురించి డాక్టర్ అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన చదివి ఆకళింపు చేసుకోవాలని, కులాన్ని రద్దు చేసుకుని, బహుజనులందరూ ఒకే గుర్తింపుతో ఉండాలని కోరారు. ముందుగా సరవ గోపాలకృష్ణ బృందం పూలే నాటకంలో 15 నిమిషాల సన్నివేశాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నాటక బృందాన్ని సూరజ్ మండల్ యాదవ్, బీఎస్ రాములు సత్కరించారు. అనంతరం డాక్టర్ పితాని అనిత సావిత్రిబాయి ఇంగ్లీషు పద్యాలను ఆలపించారు.  చివరగా నగరంలో వివిధ రంగాల్లో సేవలందించిన కేకే సంజీవరావు, పుచ్చల రామకృష్ణ, సీహెచ్ సుబ్బారావు, డాక్టర్ పితాని కోమల, పీ రామకుమార్, ఎస్ గన్నియ్య, బర్ల సీతారత్నం, జాన కేశవ, సుధా యాదవ్, మార్గాని చంటిబాబు, రేలంగి శేఖర్, అప్పారి జయప్రకాష్, డాక్టర్ గుబ్బల రాంబాబు, కేవీఎస్ మూర్తి, కోళ్ళ అచ్యుత రామారావు, బొక్కా వెంకటేశ్వరరావు, లూటుకుర్తి సత్యనారాయణ, కే తిలక్ కుమార్, అత్తిలి శ్రీను తదితరులకు సత్కారం చేశారు. చివరగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, అత్తి సత్యనారాయణ, సూరజ్ మండల్ యాదవ్, బీఎస్ రాములు, మలసాని శ్రీనివాస్ కు సన్మానం చేసి, జ్ఞాపకాలు బహూకరించారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు వాడవాడనా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా వాడవాడనా జయంతి ఉత్సవాలు అంబరాన్నంటాయి. మంగళవారం జిల్లాలో నలుమూలల అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలమాలతో అలంకరణలు చేసి బ్యాండ్ మేళాలతో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురంలో పలు చోట్ల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నావాళిలు అర్పించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి గాని కులానికి చెందినవాడు కాదని భారతదేశానికి వెన్నెముక లాంటి రాజ్యాంగాన్ని నిర్మించిన మహా మేధావి అన్నారు. అటువంటి మహా వ్యక్తి పట్ల కులబేదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల వలనే బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు అనే ఫలాలు అందుతున్నాయని, దీని వలన అందరితో సమానంగా అనగారిన కులాలవారు ఉన్నత పదవుల్లో ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. అణగారిన ప్రజల విముక్తి కోసం దళితుల హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ వలనే సాధ్యమైంది అన్నారు వారందరికీ నిజమైన దేవుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు స్వేచ్ఛ సమానత్వం లభించిందని అటువంటి రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ను అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఆయన ఆశ్రమని దీనిని గుర్తి ఒక్క తల్లి తమ బిడ్డలను చదివిస్తే అంతకుమించి ఆస్తి వారికి లేదని ఎమ్మెల్యే ఆనందరావు హితవు పలికారు. అమలాపురంలో పలు చోట్ల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నావాళిలు అర్పించారు.

# నిడదవోలులో అగ్నిమాపక వారోత్సవాలు



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 14..**నిడదవోలు పట్టణంలోని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడారు. 1944సం. ఏప్రియల్ 14 తేదీన న ముంబయి లో జరిగిన "ఫోర్ట్ స్టైకింగ్" నౌకలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో 336 మంది ఉండగా 66 మంది అగ్ని మాపక సిబ్బంది మరణించటం జరిగిందన్నారు.అలాగే 87 మంది అగ్ని మాపక సిబ్బంది కి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. అనంతరం వారి సంస్మరణ కు ఏప్రియల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.వంట గదిలో,పరిశ్రమలలో, కర్మాగారాల్లో, గోదాములు,గిడ్డంగులు లో పలు జాగ్రత్త చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ అగ్నిమాపక అధికారి ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కె. కృష్ణవేణి, అగ్ని మాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి

## - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ దవులూరి దొరబాబు



**పెద్దాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :**భారతరత్న డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు కోరారు. దళిత సంఖ్యామానికి నిరంతరం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు దళిత యువకులు, సామాజికవేత్తలు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పెద్దాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు కోరారు. మంగళవారం సామర్లకోటలో పాగా సురేష్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాన్ మోజేష్, టౌన్ ఉపాధ్యాయులు ఇరుసుమల్ల సాయి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో దొరబాబు పాల్గొన్నారు. సామర్లకోట లోని పాలు దళిత వాడల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడా  సత్తిబాబు, షేపెని సురేష్, చిట్టిమాని శ్రీనివాసరావు,షేపెని రూపా దేవి, పెద్దాపురం లో మున్సిపల్ సెంటర్ వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి దొరబాబు పూలమాలు వేసి, నివాళులర్పించారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా జరిగిన డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నిమ్మల

**పాలకొల్లు, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని పాలకొల్లు లో పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎడ్ల బజార్ ప్రాంత డాక్టర్ అబ్దుల్ కలాం హెల్త్ పార్క్ ప్రాంతంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహ రూఫ్ షెల్టర్ సుందరీకరణ పనులను ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. గాంధీ బొమ్మల సెంటర్, 27వ వార్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం, పూలపల్లి సెంటర్, 10 వార్డు మార్కు పేట, చందపర్రు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .

# ప్రపంచ స్థాయి మహానేత అంబేద్కర్

**- పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**



**పెద్దాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** నియోజకవర్గంలో మంగళవారం భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కోలాహలంగా జరిగాయి. సామర్లకోట పెద్దాపురం పట్టణాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ పోరాటాలు, త్యాగాలను వివరించారు, అంబేద్కర్ బాటలో యువత నడవాలని ఎమ్మెల్యే రాజప్ప కోరారు. సామర్లకోటలో నిర్వహించిన కార్యక్రమాల్లో తెలుగుదేశం నేతలు యార్లగడ్డ రవిచంద్ర,కుమార్ స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే బాబు, బలుసు వాసు, కాపవరపు కుమార్, జనసేన సరోజ్ వాసు పాల్గొన్నారు. పెద్దాపురంలో రాజా సూరిబాబు రాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాసరావు, ఎస్ ఐ మౌనిక, యూత్ నేత మార్ని చిన్ని, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోదిరెడ్డికి అస్వస్థత పలకరించిన ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 14..** ఏలేశ్వరం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బోదిరెడ్డి గోపి కి మంగళవారం స్వల్ప అసస్వత కల్గింది.దీనితో ఆయన్ని స్థానిక విజయ నర్సింగ్ హోమ్ లో జాయిన్ అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా బోదిరెడ్డి గోపి ని మంగళవారం విజయ నర్సింగ్ హోమ్ కి చేరుకొని ఆయన్ని పలకరించి కుశల ప్రశ్నలు వేసి ఓదార్చారు. ఆమె వెంట ఏలేశ్వరం గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముదీ నారాయణస్వామి లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, మాజీ అధ్యక్షుడు చిక్కల లక్ష్మణరావు, పడవాడ రమేష్ (రుచి రమేష్) పాల్గొన్నారు.

# దేశ నాయకుల విగ్రహాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం..

**- జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి, జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ స్పష్టీకరణ...**

**- ఎమ్మెల్యే చింతమనేని, ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి తో కలిసి విగ్రహాల ఆవిష్కరణ..**



**ఏలూరు, ఏప్రిల్ 14 (మనసులో మాట) ..** ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి మార్గదర్శకులని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి, జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ కొనియాడారు. దేశ నాయకుల విగ్రహాలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఏలూరు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలను జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి, జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ,, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఆవిష్కరించారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని బడేటి చంటి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చింతమనేని ప్రభాకర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని రెడ్డి అప్పలనాయుడు, కాన్షిరాం విగ్రహాన్ని గంటా పద్మశ్రీ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలందించిన మహనీయుల విగ్రహాలను కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు అవి స్ఫూర్తిదాయకంగా ఉంటాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలన ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర మరువరానిదని బడేటి చంటి అన్నారు. జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్టీసీ విజయవాడ జోన్ టు చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**అంబేద్కర్ స్మారక మందిరం కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** జగ్గంపేట అంబేద్కర్ నగర్ లో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో నిర్వహించి సహపంక్తి భోజనాలతో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే నేడు దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని అంబేద్కర్ ని ఒక కులానికో, ప్రాంతానికో పరిమితం చేయడం సరికాదని, దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలంతా అంబేద్కర్ వారసులేనన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. హక్కులు పొందుతున్నారు. విద్య ద్వారా మాత్రమే అసమానతల నిర్మూలన సాధ్యమని భావించి ఉన్నత చదువులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య సహా అన్ని హక్కులు అందాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ రచనకు వచ్చిన అవకాశాన్ని బడుగు బలహీన వర్గాల వారి బతుకుల్లో వెలుగులు నింపడం కోసం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారు. కూటమి ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పిస్తుందని మీరు చక్కగా చదువుకుంటే డిఎస్సి లో గాని, నక్కపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న స్టీల్ ప్లాంట్లో గాని ఇంకా అనేక రకాల ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఎమ్మెల్యే అన్నారు. రేపు రాబోయే డిసెంబర్ లో అంబేద్కర్ వర్ధంతి నాటికి అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా లైబ్రరీ కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ భవనానికి మూడు లక్షల రూపాయలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్, వేములకొండ జోగారావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి గణేష్, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, సాంబత్తుల రాజేష్, అధిక సంఖ్యలో జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద నున్న పాత ఎస్సి హాస్టల్ లో బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావని ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వార్డెన్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఉత్సవాలుగా జరుపుకుంటారని ఇటువంటి పండుగ ఎక్కడా లేదు అని అన్నారు అలాగే ఈ సందర్భంగా ప్రొఫెసర్ బోయిడి సూరిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంలో మనందరం ముందుకు సాగాలని కొనియాడారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ మాధురి, హాస్టల్ వార్డెన్ పెట్టా ప్రభాకర్, బాలికల హాస్టల్ వార్డెన్ రోజా, ప్రొఫెసర్ డాక్టర్ బి సూరిబాబు దళిత ప్రజాశక్తి అధ్యక్షుడు మురారి రవికుమార్ క్రిస్టియన్ మైనారిటీ సభ్యుడు జాన్ వెస్లీ సామాజిక నాయకుడు వల్లూరి సత్యానందం టిడిపి నాయకులు మూరా సత్తిబాబు, కలవల అబ్బులు, సలాది డేవిడ్ రాజు, సబ్బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పెదశంకర్ల పూడిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళి

### - ఎమ్మెల్యే వరుపుల

**ప్రత్తిపాడు (మనసులో మాట ) ఏప్రిల్ 14..** భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడి గ్రామం లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడి 135వ జన్మదినోత్సవం చేసుకోవడం భారతీయులకు దక్కిన గౌరవం అని వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. ప్రపంచంలోనే భారత దేశ రాజ్యాంగం పూర్తి లిఖిత పూరకమైన అతి పెద్ద రాజ్యాంగం అన్నారు. ఆయన భవిష్యత్తుని ఊహించి మన రాజ్యాంగాన్ని రచన రూపంలో అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని తెలిలిపారు. అనేక దేశాల్లో ఉన్నా రాజ్యాంగలను చదివి అర్థం చేసుకొని మేలైన రాజ్యాంగాన్ని రచించి దానిని అమలుపరిచేందుకు విశేష కృషిచేసి రచనా కమిటీలను సమన్వయపరుస్తూ రాజ్యాంగ రచనలో తోడ్పడ్డారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారు లందరికి స్వీట్స్ పంచారు.

## యుగపురుషుడు బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### - నియోజకవర్గ అధ్యక్షులు పొలమూరి



**రాజోలు, ఏప్రిల్ 14 మనసులోమాట:** బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యుగపురుషుడని రాజోలు నియోజకవర్గ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘ అధ్యక్షులు పొలమూరి శ్యాంబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవాలును అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలలో షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పొలమూరి శ్యాంబాబు, డాక్టర్ జి వరలక్ష్మి లు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొలమూరి శ్యాంబాబు నినాదాల మధ్య జై భీం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొలమూరి శ్యాంబాబు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి దిశ దశలు నిర్దేశించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కారణజన్ముడన్నారు. నేటి సమాజం బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు పునారంకితం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘ నియోజకవర్గ కార్యదర్శి కొల్లాబత్తుల సతీష్ బాబు, మాజీ సర్పంచ్ రేవు జ్యోతి, మండల ఉపాధ్యక్షులు గెడ్డం చిన్న, బత్తుల శేఖర్, గొల్లమందల తాతారావు, చిలకపాటి శ్రీధర్, బత్తుల మురళీకృష్ణ మందపాటి మధు, లిఖితపూడి బుజ్జి, బొడ్డపల్లి ప్రసాద్, సోడదాసు జోషి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్**

**- అంబేద్కర్ ఆశయాల సాధనలో ముందుకు సాగుదాం - మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు**

**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రియల్ 14..** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మెయిన్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, జల్లి పేట, జగన్నాయకులపాలెం, తదితర గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం, కుల నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళల హక్కుల పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో వివక్షకు గురవుతున్న ప్రజల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ గారి ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని మంత్రి సూచించారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మకాన్ని గుర్తుచేస్తూ యువత



విద్యపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వ సమాజ నిర్మాణం వైపు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, కాటే సుబ్రమణ్యం, రవ్వా భూషణం, రెడ్డి సురేష్, జాస్తి విజయలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, బల్ల లక్ష్మి, ఆకుమర్తి చిన్న, పలివెల రాజు, గాలింకి చిట్టిబాబు, సలాది నాయుడు, బుంగా రాజు, దడాల నాగార్జున, సిర్రా రాజకుమార్, దిగుమర్తి వీరబాబు, వంజరపు నాగేశ్వరి, కట్టా నాగేశ్వరరావు, దళిత సంఘాల నాయకులు, కూటమి పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు.

**రామచంద్రపురంలో అంబేద్కర్ భవన్ నిర్మిస్తాం మంత్రి సుభాష్ హామీ**

రామచంద్రపురం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని దళిత సంఘాల నేత పిల్లి రాంబాబు, ఇతర దళిత పెద్దలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో స్థలం కేటాయించి కొన్ని అనివార్య కారణాలవల్ల వెనక్కి తీసుకోవడం జరిగిందని, ఇప్పటికైనా అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్పందిస్తూ రామచంద్రపురంలో ఏడాది లోపు అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన పేరిట అంబేద్కర్ భవన్ నిర్మాణానికి మంత్రి సుభాష్ హామీ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్థలం కేటాయించడంతోపాటు భవన నిర్మాణానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అన్ని విధాలా సహకరిస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం సభలో హామీ ఇచ్చారు. దీనికి సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిల్లి రాంబాబు రచించిన ఆధునిక భారతదేశ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుస్తకాన్ని మంత్రి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# ప్లాస్టిక్ రహిత పల్లెలే లక్ష్యంగా స్వచ్ఛ రధం ప్రారంభం

**ప్రతిపాడు (మనసులో మాట( ఏప్రిల్ 14..** ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛ రథంన్ని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్య రహితంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమమే ఈ స్వచ్ఛ రథం కార్యక్రమం అన్నారు. స్వచ్ఛ రథం పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా గ్రామాలలోని ప్రతీ ఇంటి నుండి ప్లాస్టిక్ వస్తువులు, ఇనుము, అట్ట




పెట్టెలు, పాత కాగితాలు, ఈ-వ్యర్థాలు, ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని దానికి బదులుగా గృహాలకు అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్రజలు తమ వ్యర్థాలను కూడా ఉపయోగకరమైన వస్తువులుగా, ఆదాయ వనరుగా మార్చుకునేందుకు దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా చేసుకునేందుకు దోహదపడుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా జండా ఊపి స్వచ్ఛ రథం ను ఆమె ప్రారంభించారు.

# జగ్గంపేట పరివర్తన స్థలంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

**- అంబేద్కర్ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదానం**

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** జగ్గంపేట లోని అంబేద్కర్ పరివర్తన స్థలంలో పులి ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ నాయకుడు తుమ్మలపల్లి రమేష్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం



ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ అందరివాడని, అంబేద్కర్ విగ్రహాలు కేవలం దళితవాడలలో కాకుండా ప్రతి గ్రామంలోనూ ఊరి మధ్యలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం మా నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా జగ్గంపేట పరివర్తన స్థలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసైనికులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేసవి లో మంచినీళ్ల సమస్య రాకుండా చూడాలి

### - గ్రామసభ లో వైస్ ఎంపీపీ అధికారులకు ఆదేశాలు

**ఎటపాక (మనసులో మాట )ఏప్రిల్ 14:** పోలవరం జిల్లా ఎటపాక మండలం లో మంగళవారం గ్రామ సభలు జరిగాయి. మండల పరిధిలోని నందిగామా సచివాలయం పరిధిలోని నందిగామా, మురుమూరు గ్రామాల్లో జరిగిన గ్రామసభ లలో మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ముఖ్య అతిధి గా పాల్గొని ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో వేసవి కాలంలో ప్రజలకు మంచినిటీ సమస్య గాని, విద్యుత్, మరియు చెరువుల పూడికలు సంబంధించి ఎలాంటి సమస్య లేకుండా చూడాలని సంబందిత అధికారులకు తెలిపారు. అలాగే గ్రామ సభలో గ్రామంలోని సమస్యలు స్వయంగా అడిగి తీసుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ప్రత్యేక అధికారి రాజులు, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, సచివాలయసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజపూడి లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** ప్రస్తుత సమాజంలో ఉన్న యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని పలువురు నేతలు ప్రసంగించారు. మంగళవారం అంబేద్కర్ 136 వ జయంతి వేడుకలను జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రాజపూడి గ్రామ నాయకులు బత్తుల మరిడియ్య,వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో పలువురు నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడిని ,అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ప్రస్తుతం అమలవుతుందని, నేటి యువత చెడు దోవ పట్టకుండా అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నిరుపేదలకు నాయకులు వెంకన్న ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన చీరలను వస్త్రాలను పలువురు నేతల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూసాల విష్ణుమూర్తి. రేఖ బుల్లి రాజు. ఉప్పలపాటి బుల్లబు. గనిశెట్టి సన్యాసిరావు. బత్తుల స్వామి తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి

### - కొత్తపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రౌతు ఈశ్వరరావు



**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రౌతు ఈశ్వరరావు అన్నారు మంగళవారం రావులపాలెం, ఆత్రేయపురం మండలం లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివారణ అర్పించారు. అయన వెంట నక్క సుబ్బారావు, కోప్పల రాంబాబు, గ్రంధి శేషగిరిరావు, వాటా వాసు. పాల్గొన్నారు

## సమానత్వంతో కూడిన అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణానికి

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు నివాళులర్పించిన వారిలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ్ కుమారి, తదితర జిల్లా అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. సంఘటితంగా ఉండటం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. "విద్య-ఐక్యత - క్రమశిక్షణ" అనే నినాదం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, విద్య ద్వారానే మన హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాలు సైతం అంబేద్కర్ జయంతిని "డాక్టర్ అంబేద్కర్ డే ఆఫ్ ఈక్వాలిటీ"గా గుర్తించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. సామాజిక స్వేచ్ఛ లేకుండా చట్టపరమైన స్వేచ్ఛలకు ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేశారు. అంబేద్కర్ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని, దేశంలోని అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్తుతిస్తూ పాటల గీతాలాపన ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## పోతులూరులో అంబేద్కర్ కి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకుడు ముదునూరి



**ప్రత్తిపాడు( మనసులో మాట) ఏప్రిల్ 14..** అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రత్తిపాడు మండలం, పోతులూరు గ్రామంలో ఉన్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకుడు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మురళీ కృష్ణంరాజు మంగళవారం పూలమాలవేసి ఘన నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించి పేదల పెన్నిధిగా కొనియాడు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ పోతులూరు గ్రామ సర్పంచ్ బొండి రాంబాబు ,శెట్టి సత్తిబాబు ,చెక్కపల్లి బుజ్జిబాబు ,చెక్కపల్లి నాగేశ్వరరావు ,తాలరి రాజుబాబు ,పంచాది రామూర్తి (చంటిబాబు) ,శ్రీపతి నాగేశ్వరరావు, చెక్కపల్లి బాబ్జి ,మాగవరపు రాజుబాబు ,చిన్నం ముసిలి ,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు గోనగల అజయ్ దాడి పుత్రయ్య మురా గంగబాబు అంబేద్కర్ యూత్ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం లో ఓటమి... న్యాయస్థానం లో గెలుపు

### 2021 పంచాయతీ ఎన్నికల లో ఓటమి - 2026 న్యాయ స్థానం లో గెలుపు - గెలిచినా ఫలితం లేని సర్పంచ్

### 2021గ్రామపంచాయతీ ఎన్నికలలో 10 ఓట్లు తేడా తొ ఓటమి ప్రకటన చేసిన అధికారులు

### ఓట్ల లెక్కింపు అధికారులు సిబ్బంది నిర్వాకంతో చేజారిన పదవి



**ముమ్మిడివరం (మనసులో మాట) ఏప్రిల్ 14..** 2021 పంచాయతీ ఎన్నికలలో ఓటమి చెందిన వ్యక్తి నేడు పంచాయతీ విన్నర్ గా విజయకేతనం ఎగరవేసిన సంఘటన ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామం లో జరిగింది. వివరాలకి సంబందించి ఎన్నికల ఓట్ల లెక్కంపు అధికారుల, సిబ్బంది నిర్వాకం కారణం గా సర్పంచ్ గా పోటీ చేసిన వ్యక్తి..నాడు ఓట్ల లెక్కింపులో ఓటమి పాలై ...నేడు కోర్టు తీర్పుతో విజయం సాధించాడు.అయితే పదవీకాలం పూర్తి కావడంతో అతని గెలుపు శూన్యంగా మిగిలిందనడం లో ఎంత మాత్రం అతిశయం లేదు .. 2001లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో ముమ్మిడివరం మండలం గాడి లంకలో సర్పంచి పదవికి తెలుగుదేశం పార్టీ తరఫున పెద్దిరెడ్డి వెంకట కృష్ణారావు, వైసీపీ పార్టీ తరఫున పెద్దిరెడ్డి నాగ మునీంద్ర రావులు పోటీపడ్డారు. అయితే ఎన్నికల ఓట్ల లెక్కింపులో పెద్దిరెడ్డి నాగ మునేంద్రరావు 10 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. నాగ మునేంద్రరావుకి 472 ఓట్లు రాగా పెద్దిరెడ్డి వెంకట కృష్ణారావుకు 462 ఓట్లు లభించాయి. చెల్లనవి 19,నోటా కు 29 ఓట్లు పడ్డాయి.అయితే ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని, ఓట్ల లెక్కింపు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని.. వెంకట కృష్ణారావు ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, జ్యూడిషన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ని ఆశ్రయించాడు . వాదోపవాదాలు అనంతరం... ఓట్లు లెక్కింపునకు ఎంపీడీవో కార్యాలయంలో భద్రపరిచిన బ్యాలెట్ బాక్స్ లను కోర్టు కమిషన్ కు అప్పగించాలని కోర్టు ఆదేశించడంతో వాటిని ఎంపీడీవో కార్యాలయం వారు కోర్టుకు అప్పగించారు. దీంతో జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహమతుల్లా సమక్షంలో ఓట్లు లెక్కింపు జరపగా వెంకటకృష్ణారావుకు 462 ఓట్లు లభించగా, పెద్దిరెడ్డి నాగ మునేంద్రరావుకు గతంలో లభించిన 472 ఓట్లలో 24 ఓట్లు చెల్లనివిగా గుర్తించి వాటిని తొలగించడంతో 448 ఓట్లు మిగిలాయి.దీంతో 14 ఓట్లు మెజారిటీతో వెంకట కృష్ణారావు విజయం సాధించినట్లు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహమతుల్లా తీర్పునిచ్చినట్లు వెంకట కృష్ణారావు న్యాయవాది రెడ్డి సత్యనారాయణ తెలిపారు. అయితే సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో వెంకటకృష్ణారావు విజయం నిరుపయోగంగా మిగిలింది. కాగా 3వ వార్డు స్థానానికి పోటీ చేసిన పాము వెంకటేశ్వరరావు ఒక ఓటు తేడాలో ఓటమి పాలయ్యాడు. ఆ వార్డు స్థానానికి వైసీపీ తరపునపోటీచేసిన పాము నాగలక్ష్మి కి 58 ఓట్లు లభించగా టిడిపి తరఫున పోటీచేసిన పాము వెంకటేశ్వరరావుకు 57 ఓట్లు లభించాయి.దీంతో వెంకటేశ్వర రావు కూడా కోర్ట్ ను ఆశ్రయించగా అతని ఓట్లు కూడా కోర్టు లో లెక్కింపు జరిగింది. కోర్టులో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో పాము నాగలక్ష్మి కి 58 ఓట్లు.. పాము వెంకటేశ్వరరావు కు 57 ఓట్లు ఉండటంతో పాము నాగ లక్ష్మి విజయం లొ మార్పు లేదని నిర్ధారణ చేసారు.

**నాకు న్యాయం చెయ్యాలి :**

వెంకట కృష్ణారావు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో అప్పటి అధికార వైసిపి పార్టీ అండదండలతో అక్రమాలు జరిగాయని, తాను రీకౌంటింగ్ కోరినా కౌంటింగ్ అధికారులు అంగీకరించకుండా ఏకపక్షంగా వ్యవహరించారని. నాడు జరిగిన అన్యాయం నేడు న్యాయస్థానం ద్వారా వెలుగులోకి వచ్చిందని,అప్పటి ఓట్ల లెక్కింపు అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పెద్దిరెడ్డి వెంకటకృష్ణారావు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



భారత రాజ్యాంగ పితామహుడు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** కులమతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు గౌరవించ దగ్గ గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని డా. అడ్డాల సత్యనారాయణ, డా. బొండ సూర్యా రావులు అన్నారు.మంగళవారం స్థానిక రంగరాయ కళాశాలలో డా అడ్డాల, డా బొండ సూర్యా రావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పితామహుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనసేన నాయకులు, ఎముకల వైద్య నిపుణులు డా బొండ సూర్య రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి అందరికీ ఎంతో స్ఫూర్తి దాయకమైన రోజు అని భారత రత్న డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ 1891, ఏప్రిల్ 14న జన్మించారని, ఆయన ఒక గొప్ప సంఘ సంస్కర్త, న్యాయవాది, ఆర్థికవేత్త మరియు రాజకీయ మేధావి అని, భారతదేశ అత్యున్నత శాసనమైన భారత రాజ్యాంగం ముసాయిదా కమిటీకి ఆయన అధ్యక్షుడిగా వ్యవహరించారని అందుకే ఆయన్ని "భారత రాజ్యాంగ పితామహుడు" అని పిలుస్తారని ,ఆయన సమాజానికి ఇచ్చిన అతిపెద్ద సందేశం చదువుకో సమీకరించు, పోరాడు. అని తెలిపారు. దంత వైద్య నిపుణులు డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "సమాజంలోని అణగారిన వర్గాలు, వెనుకబడిన తరగతులు మరియు మహిళల హక్కుల కోసం ఆయన తన జీవితాంతం కృషి చేశారని, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని, అంబేద్కర్ ఆ కాలంలోనే విదేశాల్లో చదువుకుని, కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్లు పొందిన అతికొద్ది మంది భారతీయులలో ఒకరని, అంబేద్కర్ అపారమైన జ్ఞానానికి గుర్తుగా, ఆయన జయంతిని జ్ఞాన దివస్ గా జరుపుకుంటారని, కులమతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు గౌరవించ దగ్గ గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి



**రాజోలు ఏప్రిల్ 14 మనసులోమాట:** గ్రామాభివృద్ధికి సహకరించాలని రాజోలు పంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన తహసిల్దార్ సి.హెచ్. భాస్కర్ ను కూటమి నాయకులు కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రామసభలో తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ భాస్కర్ ను కూటమి నాయకులు సాలువ పూలమాలతో సత్కరించి గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొమ్మిడి ఉమామహేశ్వరరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పామర్తి రమణ, నామన షణ్ముఖేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### - జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ నివాళులు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డా.బీఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం లోనూ పోలీసు అసోసియేషన్ కార్యాలయాలలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం, పోలీసు అసోసియేషన్ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ పి పూలమాలలు అర్పించి నివాళులు



ఘటించారు. అనంతరం పోలీసు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అంబేద్కర్ ని భారత రాజ్యాంగ పితామహుడిగా కొనియాడుతూ, ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే నేడు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులు పొందుతూ ఉన్నత స్థాయిలలో ఎదుగుతున్నారని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మరియు హక్కుల పరిరక్షణకు అంబేద్కర్ సేవలు అపారమని ఆయన పేర్కొన్నారు.అనంతరం జిల్లా పోలీసు అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ, అక్కడి నుంచి స్థానిక ప్రభుత్వ బాలుర ఆనంద నిలయాన్ని సందర్శించి, అక్కడ ప్రతిష్ఠించిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆనంద నిలయం విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారితో ఫోటోలు దిగుతూ, విద్యార్థులందరికీ స్వయంగా పండ్లు పంపిణీ చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఎస్బి డిఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఏఆర్ డిఎస్పీ వి.జి. శ్రీహరిరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కాకినాడ టౌన్ పోలీసు ఇన్స్పెక్టర్లు, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యమూర్తి, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు కోమలి దుర్గాదేవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రౌతులపూడి మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**రౌతులపూడి, (మనసులో మాట) ఏప్రియల్ 14:** మండలంలోని ఎస్ పైడిపాల బీబీ పట్నం, రాజవరం గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ పైడిపాలలో తెలుగుదేశం నాయకులు ఈగల సత్తిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.



బీబీ పట్నం గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా శాంతి వర్ధన వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు ఆహారం అందజేశారు. రాజవరం గ్రామంలో తెలుగుదేశం నాయకులు చింతకాయల రాజబాబు షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలు మరువలేనివని అటువంటి మహానుభావులను స్మరించుకోవడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. పైడిపాల తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో పలు చోట్ల సేవా కార్యక్రమాలు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** హైదరాబాద్ వాస్తవ్యులు సురేష్ సతీమణి కళ్యాణి పుట్టినరోజు సందర్భంగా రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో.. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులకు



రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం అమ్మ ప్రేమ వృద్ధుల ఆశ్రమంలో పెద్దలకు భోజనం ఏర్పాటు చేయడం మరియు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు మరియు రోగుల సహాయకులకు సుమారు రెండు వందల మందికి పైగా అన్నదాన వితరణ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేశ్వరి కిరణ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల పేరుతో అనవసర ఆర్భాటాలకు పోకుండా పేద వారికి సహాయం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం చాలా పుణ్య కార్యక్రమమని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ట్రెజరర్ దీపిక మాట్లాడుతూ కళ్యాణి గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరెంతో మందికి సహాయం అందిస్తూ, పేద వారి ఆకలి తీర్చాలని కోరారు. తను రెయిన్ బో క్లబ్ లో ట్రెజరర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే నుండే ఇలాంటి మంచి మార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అలై కిరణ్ కుమార్, అలై లక్ష్మి నాగేంద్ర, అలై రాజేశ్వరి, అలై నాగేంద్ర కళ్యాణ్, అలై దీపిక, అదేషా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత పోస్టులు


### - పిఠాపురం పోలీసులకు జనసేన నాయకుల ఫిర్యాదు

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 14 :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు పోలీసులను కోరారు. "బెస్ట్ సీఎం " అనే ఫేస్‌బుక్ ఖాతా వేదికగా పవన్ కళ్యాణ్ గౌరవానికి భంగం కలిగించేలా, అత్యంత అసభ్యకరమైన పోస్టులు పెట్టారని జనసేన పార్టీ పిఠాపురం




పట్టణ ఉపాధ్యక్షుడు బాలిపల్లి అనిల్ కుమార్ సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రజాప్రతినిధిపై కావాలనే దుష్ప్రచారం చేస్తూ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తప్పుడు పోస్టులకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి, ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## అంబేద్కర్ సిద్ధాంతాలు అనుసరణీయం

**- కోటి కేశవరంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి సభలో ఎమ్మెల్యే బత్తుల**

**రాజానగరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు అనుసరణీయం, ఆచరణీయమని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మంగళవారం రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోటి కేశవరం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని దేశ వ్యాప్తంగా “సమానత్వ దినోత్సవం“గా జరుపుకుంటారని తెలిపారు. సామాజిక న్యాయం, మహిళా హక్కులు, కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన అపారమైన సేవలు సర్వత్రా ఆదర్శప్రాయమని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో “జై భీమ్” నినాదాలతో వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే దేవా వరప్రసాద్**



**రాజోలు ఏప్రిల్ 14 మనసులోమాట:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజోలు ఎమ్మెల్యే దేవర ప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల పుస్తకాలు చదువుకున్న బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజాన్ని అంతకంటే లోతుగా చదువుకున్నారని అన్నారు. ప్రపంచ మేధావులలో ఒకరైన అంబేద్కర్ ని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. అనంతరం సఖినేటిపల్లి సమతా ఫంక్షన్ హాలు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొలమూరి శ్యాంబాబు, గడ్డం సింహ, ఆకుల నాయుడు, గుబ్బల ఫణికుమార్, పెదకాపు, సత్తిబాబు, రాపాక మహేష్, ఎంపీపీ మల్లిబాబు, చింత రాజబాబు, ఆకన బాబ్జి, నామన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక పల్లెల్లోనూ పేదల ఆకలి తీర్చనున్న అన్న క్యాంటీన్లు...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14 ..** రాష్ట్రం లోని కార్మికులు, కూలీలు , గ్రామీణ ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్ల నెట్‌వర్క్‌ను మరింత విస్తరిస్తోంది. పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ పేదలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో తాజాగా 62 కొత్త క్యాంటీన్లను అందుబాటు లోకి తెస్తోంది. ఈ విస్తరణతో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య 269కి చేరుకోనుంది.ప్రస్తుతం 207 క్యాంటీన్ల ద్వారా ప్రతిరోజూ సుమారు 2.10 లక్షల మంది కేవలం 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేస్తున్నారు. వీటి పునఃప్రారంభం నుండి ఇప్పటివరకు సుమారు 8.80 కోట్ల భోజనాలు పేదలకు అందాయి. సామాన్యులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం భారీగా సబ్సిడీని భరిస్తోంది. ఇప్పటి వరకు 243 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఈ పథకం కోసం వెచ్చించగా, కొత్తగా ఏర్పాటు చేసే గ్రామీణ క్యాంటీన్ల కోసం ఏడాదికి మరో 58 కోట్ల రూపాయలు కేటాయించనుంది. రెండవ విడతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్లను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 15న పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో ప్రారంభించనున్నారు. గతంలో కార్పొరేషన్లు , మున్సిపాలిటీలకే పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు గ్రామాలకు విస్తరించడం ద్వారా గ్రామీణ పేదలకు ఊరట లభించనుంది. రుచి, శుచికి ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేలా ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గ్రామీణ ప్రాంతాలలో కూడా అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేద ప్రజలకు కడుపు నింపేందుకు సాహసపెత్తా మైన నిర్ణయం తీసుకుంది.

పల్లె ప్రజల ఆహార భద్రత దిశగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అన్నా క్యాంటీన్లను తీర్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో అంబేద్కర్ కు ఘన నివాళి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** డా. బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సామాన్య హాస్పిటల్ లో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానంతో కూడిన సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థులు అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేకంగా సూచిస్తూ,రోగుల పట్ల కరుణ, సేవాభావంతో వ్యవహరించడం, వృత్తి ధర్మాన్ని కట్టుబడి నిర్వర్తించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రతి రోగికి సమాన వైద్యం అందించడం ద్వారా అంబేద్కర్ సమానత్వ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆర్ఎంవో డా.కోమల, డీసీఎస్ఆరెమ్ఓ డా. మెహర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 కల్పన మౌళి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 ఫ్లోరెన్స్ , తదితరులు పాల్గొన్నారు.


### వడ్డీ వ్యాపారుల ఒత్తిడిలు కారణంగా గుండెపోటుతో...

# మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు

**- రద్దు చేసిన భవన నిర్మాణ కార్మికుల కార్డులు - పునః ప్రారంభించి పథకాలు అమలు చేయాలి**

**- లైసెన్సు లేకుండా వడ్డీ వ్యాపారాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**





**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** ఏపీ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ సభ్యుడు నమ్మి బాలకృష్ణ అప్పుల వారి ఒత్తిడిలో కారణంగా కాకినాడ రూరల్ చిన్న స్వామి నగర్లో బుధవారం ఉదయం తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందదారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ నమ్మి బాలకృష్ణ భౌతికయని సందర్శించి ఘన నివాళి అర్పించారు . అనంతరం తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సరైన పనులు లేక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ అప్పులు ఊబిలోకి కూరికిపోయి మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ రూరల్ తూరంగి బిల్డింగ్ నిర్మాణంలో తనకు రావలసిన కూలీల జీతాలు కేరళ ఇంజనీరు నిలుపుదల చేయడం జరిగిందని, కూలీలు డబ్బులు ఇవ్వకుండా తిరిగి తనపై కేసు పెట్టడంతో బాలకృష్ణ మానసికంగా నలిగిపోయడని, ఆ బిల్డింగ్ నిర్మాణంలో కార్మికులు పనిచేసిన కూలి వేతనాలు యాజమాన్యం చెల్లించడంలో మొండి వైఖరి ప్రదర్శించిందని, యూనియన్ సమక్షంలో పలుమార్లు పోలీస్ స్టేషన్ కి వెళ్ళవలసి వచ్చిందని అయినప్పటికీ యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శించిందని ఆయన అన్నారు. ఇల్లు నిర్మాణం కోసం, కుటుంబాన్ని పోషించడం కోసం, పిల్లల్ని చదివించడం కోసం అనేక మంది భవన నిర్మాణ కార్మికులు ఆర్థిక సంక్షోభాలకు గురవుతున్నారని, అందులో బాలకృష్ణ ఒకరిని తనను అప్పులు వారు తీవ్రంగా ఒత్తుడులు చేయడంతో అవి తట్టుకోలేక మానసికంగా నలుగుతూ గుండెపోటుకి బలి అయ్యాడని ఆయన అన్నారు. దీనిలో అప్పులు ఇస్తున్న రెడ్డిలు ప్రమేయం ఎక్కువగా ఉందని, కనీసం లైసెన్సు లేకుండా అధిక లాభాలు గడించేందుకు వడ్డీల పై వడ్డీలు, చక్కర వడ్డీలు వసూలు చేస్తూ భవన నిర్మాణ కార్మికులను ప్రాణాలకు బలి చేసేందుకు వత్తులు తీసుకొస్తున్నారని, లైసెన్సు లేని వడ్డీ వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాలకృష్ణ లాంటి మరొక ఏ కార్మికుడు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వడ్డీల పేరుతో అక్రమ వసూలు కార్మికుల ప్రాణాలు పోయేందుకు ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని, ఆ వత్తుళ్లకు కార్మికులు బలే అవుతున్నారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో పథకాలు అమలు చేయాలని కుంటు సాగుతో భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డులను రద్దు చేసిందని, దీనివల్ల భవన నిర్మాణ కార్మికులకు వచ్చే సంక్షేమ పథకాలు కోల్పోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పట్ల పునరాలోచన చేసి రద్దు చేసిన భవన నిర్మాణ కార్మికుల కార్డులన్ని పున ప్రారంభించాలని ప్రభుత్వం మంజూరు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నమ్మి బాలకృష్ణకు సాధారణ మరణం పథకం వర్తించేందుకు ప్రభుత్వం సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక స్థాయిలో పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె. నరశింహా నాయక్ ఆధ్వర్యంలో స్వర్గీయ భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ బి. ఆర్. అంబేద్కర్ వారు మన దేశ రాజ్యాంగశీ అందించుట ద్వారా , సమాజ అసమానతలు రూపుమాపుటకు ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమం లో డిఎల్ఎటివో డా. యస్. చలమయ్య,డీ.ఐ.ఓ డా. కె. సుబ్బరాజు, డి.ఎం.ఒ డా.ఐ.ప్రభాకర్, ఫైలేరియా మెడికల్ ఆఫీసర్ డా. ఎం. రవి,పెద్దాపురం ప్రోగ్రాం అధికారి డా. ఎన్. ప్రశాంతి, డిప్యూటీ డెమో కె. సూర్య చంద్ర రావు,డిపిహెచ్ఎన్వో నీలవేణి, డా. మౌనిక మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని తెలియజేశారు.

## డ్రంక్ డ్రైవ్ కేసుల్లో 1.30 లక్షల జరిమానా

### - ఏడుగురికి జైలు శిక్ష



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 14:** కాకినాడ రూరల్ సర్కిల్ కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీలలో నమోదు చేసిన 20 డ్రంక్ డ్రైవ్ కేసులలో 13 మందికి 1.30 లక్షల జరిమానా, ఏడుగురికి రెండు రోజుల చొప్పున జైలుశిక్ష విధించడం జరిగిందని కోరంగి ఎస్ఐ పి.సత్యన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 20 మందిని కోర్టులో హాజరు పరచగా కాకినాడ ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా జడ్జి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే ఏడుగురికి 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరక్కుండా ముందస్తు చర్యల్లో బాగంగా విస్తృతంగా కోరంగి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, కటకటాలపాలౌతారని ఎస్ఐ సత్యన్నారాయణ హెచ్చరించారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్

### - మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 14..** నిడదవోలు పట్టణంలోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మాజీ శాసనసభ్యుడు జి.శ్రీనివాస్ నాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం నిడదవోలు సంత మార్కెట్, జెండా సందు,సుబ్బరాజు పేటలో ఇంకా పలు ప్రాంతాలలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయన సేవలు భారతదేశ ప్రజలు మరువలేనివి

### - రామవరంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రావుల గణేష్ రాజా,గుర్రం మహాలక్ష్మి



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** రామవరం గ్రామంలో డా. బి అర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైసీపీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, సగర సంఘం అధ్యక్షుడు గుఱ్ఱం మహాలక్ష్మి (అబ్బు )పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రావుల గణేష్ రాజా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ న్యాయవాది గా, ఆర్థికవేత్తగా,అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, మనమందరం కూడా చెడును విడనాడి, మంచిని పెంపొందించాలని, సమస మానత్వం సమాజంలో పెంపొందించే విధంగా మనందరం కూడా నడుచుకోవాలని కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగాన్ని రూపొందిం చారు. దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం, బహిష్కృత హిత కారిణి సభస్థాపించడం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన లో కీలకపాత్ర చేపట్టడం జరిగింది. విడాకుల చట్టం, కూతుళ్లకు తండ్రి ఆస్తిలో కుమారులతో సమాన హక్కులు కల్పించడం, స్త్రీలు కూడా పిల్లలను దత్తత తీసుకునే హక్కు రూపొందించడం, బహు భార్యల రద్దు, ఇలా అనేక చట్టాలను కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రామవరం గ్రామంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ఎంతో కలిసికట్టుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని జరుపుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని యూత్ సభ్యులను ప్రసంశించారు. గుర్రం మహాలక్ష్మి (అబ్బు)మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయులు అని ఆయన సేవలు భారతదేశ ప్రజలు మరువలేనివని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మనందరం కూడా మంచి ప్రతిఫలాలు అనుభవిస్తు న్నామని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల స్వామి, రామవరం గ్రామం సెక్రటరీ బండి నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రావుల సురేష్ కుమార్,చంటి అప్పన్న, కొండా రాంబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి చంద్రరావు, వీరబత్తుల శ్రీను ,మర్రి నూకరాజు, మర్రి పృథ్వీరాజ్ ,సింగిర్ల వంశీ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి బాబులు, జుత్తుక లోవరాజు, వీరాబత్తుల జగన్ ,చింతపల్లి రాజేష్, తదితర జై భీమ్ యూత్ సభ్యులు అంబేద్కర్ కాలనీల వాసులు అధిక సంఖ్యలో బాలబాలికలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - 135 వ జయంతి సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాళులు



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 14..** అణగారిన వర్గాలకు ఆశా జ్యోతి ,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డా. బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఆయన కాజులూరు మండలంలోని చేదువాడ, కాజులూరు, దుగ్గుదూరు గ్రామాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని ప్రజలకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. సమ సమాజ నిర్మాణానికి ప్రాణం పెట్టిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ గౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వమని పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితనం తీవ్రంగా ఉన్న కాలంలో వాటి నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని అన్నారు. అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి, జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ విద్య ద్వారా కోట్లాది మంది జీవితాలను మార్గనిర్దేశం చేశారని మంత్రి తెలిపారు. సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు అనేక గ్రంథాలు రచించి ప్రజల్లో అవగాహన పెంచారని గుర్తుచేశారు. స్త్రీలకు ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన ప్రజాస్వామ్య రక్షకుడిగా, కార్మికుల హక్కుల పరిరక్షణలో ముందుండి కనీస వేతనాలు, మహిళలకు సమాన హక్కులు, ప్రసూతి సెలవులు కోసం కృషి చేసిన సంస్కర్తగా ఆయన నిలిచారని మంత్రి పేర్కొన్నారు. నెహ్రూ ప్రభుత్వంలో తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందిస్తూ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పిగా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేశారని అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం రాజ్యాంగంలో హక్కులను పొందుపరిచి దేశాన్ని సమానత్వ దిశగా నడిపించిన దూరదృష్టి నాయకుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, కాజులూరు డిసి లకాని కృష్ణ చైతన్య, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ దళిత నాయకులు రంపాల రాజు, జల్లి సత్యనారాయణ, కోట తాతబ్బాయి, కుడి పూడి గోవిందరాజులు, పోతు జ్యోతి కుమార్, వనుం వీరబ్రహ్మం, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, చుండ్రు వీర్రాజు చౌదరి, మాతా స్వామి, మాతా వెంకటరమణ, పెంకె ప్రసాద్, ఉప్పుమిల్లి ఎంపీటీసీ కొప్పిశెట్టి కృష్ణమూర్తి, దళిత సంఘాల నేతలు,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశంలో కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా గౌరవం పొందుతున్న ఏకైక నాయకుడు అంబేద్కర్

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** దేశంలో కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, వర్గాలకు అతీతంగా గౌరవాన్ని పొందుతున్న అరుదైన మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అని భారతీయ జనతా పార్టీ పేర్కొంది. అంబేద్కర్ జయంతి సంబరాలు నేపథ్యంలో ఇంద్ర పాలెం జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి విగ్రహం మరియు పరిసరాలలో దీపాలు వెలిగించి నివాళులర్పించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన చేసిన పలు కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో బిక్కన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.బిజెపి సీనియర్ నాయకుడు దువ్వూరు సుబ్రమణ్యం మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వం న్యాయం మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడని తన నమ్మిన సిద్ధాంతం కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన త్యాగశీలి అని ఆయన ఏనాడు ఒక కులానికి గాని ఒక వర్గానికి కానీ అనుకూలంగా గాని వ్యతిరేకంగా గాని మాట్లాడలేదని అన్నారు. అనంతరం సివిల్ సప్లైస్ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏనాడు హిందూ సంస్కృతి నుంచి వేరుపడాలని చూడలేదని, హిందూ సంస్కృతి నుంచి వేరు పడాలని ఆయన భావించి ఉంటే ఆయన క్రిస్టియన్ మతంలో లేదా ఇస్లాంలో చేరి ఉండేవాన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కుండల సాయి కుమార్ యాదవ్ చోడిశెట్టి రమేష్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మారే బుజ్జి మహిళా మోర్చా అధ్యక్షురాలు తులసి సాయి అపర్ణ ఓబిసీ మోర్చా అధ్యక్షుడు ఘంటసాల గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



పాఠకుల మన్ననలు పొందిన

## మనసులో మాట పత్రిక

**- ఎం.ఎల్.సి తోట త్రిమూర్తులు**

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 14..** ఉభయ తెలుగు రాష్టాల ప్రజలకు ఉపయోగ పడే అన్నిరకాల వార్తలను మనసులో మాట పత్రిక అందిస్తూ పాఠకుల మన్ననలు పొందిందని రాష్ట్ర శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మనసులో మాట పత్రిక ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎం ఎల్ సి తోట తోట పత్రిక ను ఆసాంతం తిలకించారు.అన్ని పేజీలు కలర్ తోను, నాణ్యత కలిగి కోస్తా ఆంధ్ర, ఉత్తమ ప్రమాణాలతో ఉత్తరాంధ్ర, అమరావతి ఆంధ్ర రాష్ట్ర వార్తలతో పాటు తెలంగాణ రాష్ట్ర వార్తలనూ సైతం అందిస్తూన్న పత్రిక మనసులో మాట పత్రిక అని అంటూ.. రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాన్ని పొందుతుందనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదన్నారు. అయన తో పాటు మండల పరిషద్ వైస్ ఎంపీపీ గుణ్ణం భాను ప్రసాద్, ఎంపీటీసీ పలివెల మధు,మాజీ సర్పంచ్ అంగాని నూకరాజు, చోడే సూరిబాబు,పి. శ్రవణ్ కుమార్,గుణ్ణం సత్యనారాయణ తదితరులు ఈ పత్రిక ఆవిష్కరణ లో ఉన్నారు.

## మనసులో మాట దినపత్రిక ఆవిష్కరించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ మనసులో మాట దినపత్రిక ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనసులో మాట దినపత్రిక చాలా ఆకర్షణియంగా, అద్భుతంగా ఉందని కొనియాడారు.ఈ మనసులో మాట దినపత్రికకు ప్రధాన ఆకర్షణ పత్రిక యొక్క పేరు అని, అమరావతి, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, తెలంగాణ స్పెషల్ ఎడిషన్స్ తో ప్రాధాన్యత సంతరించుకొందని, మనసులో మాట పత్రిక ప్రజలలో మంచి ఆదరణ పొందాలని కోరుకొంటున్నానని ఈ సందర్భంగా అయన తెలియజేశారు.ప్రజా సమస్యలే అజెండా గా పత్రిక పనిచేయాలని, అప్పుడే పత్రిక మంచి పేరు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మనసులో మాట జగ్గంపేట రిపోర్టర్ నరవ వీరన్న కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాకినాడ పెన్షనర్స్ భవనంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** బాబా సాహేబ్ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీఎస్జీ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ భవనమునందు జయంతి వేడుకలు ఘనంగా జరుప బడినవి.అధ్యక్షులు కె. పద్మనాభం అంబేద్కర్ చిత్రపఠమునకు పూల మాల అలంకరణ చేసి నివాళులు అర్పించి ప్రపంచం గర్వించే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి టి. నూకరాజు, కోశాధికారి శేషగిరి, రాంబాబు, సూర్యనారాయణ, బలరామకృష్ణ, సరోజిని అంబేద్కర్ గొప్పతనంను, దర్శనికతను తెలియ జేయుచూ ప్రసంగించి యున్నారు ఈ జయంతి వేడుకలలలో ఎన్. వెంకటరావు, ఇబ్రహీం, సాజిద,సిహెచ్. సరోజిని సుబ్రహ్మణ్యం, కొప్పర్తి, అజీజుల్లా, ప్రసాదరావు, అర్జునరావు, మాణిక్యం, పద్మాలత తదితర 50 మంది సభ్యులు హాజరైయి నివాళులు అర్పించారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో..

# 'ఆదిత్య' ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛభారత్

**- అంబేద్కర్ జయంతి ర్యాలీ, ఆదిత్యలో అంబేద్కర్ జయంతి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** రాజమహేంద్రవరం ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 54 మంది మంగళవారం భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఆదేశాలతో డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ప్లాస్టిక్ సామాగ్రిని ఏరివేసి, వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో 54 మంది ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీకి చెందిన సుధాకర్ పట్నాయక్, రాజు వీరి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అనంతరం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్ వీరమాదేవి, పోలుకొండ సాయి, బీ విమల, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, ఆర్టీసీ కాంప్లెక్స్ సిబ్బంది కే వరహాలు, ఏ వెంకటేశ్వరరావు, సీనియర్ ఎన్ఎస్ఎస్ లీడర్స్ సుమ, జాహ్నవి, సమీర, షణ్ముఖ పృధ్వీరాజ్, పోసి రావు, మనోజ్ తేజ, మేఘన సంజయ్, హర్షిత్, అబ్దుల్ రఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ పతాకం ఊపి అంబేద్కర్ ర్యాలీని ప్రారంభించారు. "భారత రత్న అంబేడ్కర్ కి జై, రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడు అంబేడ్కర్ కు నివాళి".. అంటూ పలు నినాదాలు చేస్తూ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి హోటల్ షెల్టాన్ మీదుగా ఆదిత్య డిగ్రీ కళాశాల వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలని పైకి తీసుకువచ్చిన దేవుని గా, మంచి విద్యావేత్తగా, విదేశాల నుండి ఓడలతో పుస్తకాలు తెచ్చుకున్న గొప్ప చదువరిగా, 32 డిగ్రీలు సంపాదించిన మహోన్నతునిగా ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ, డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, కాంపిటేటివ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ బీహెచ్వీ రమాదేవి..అంబేడ్కర్ వ్యక్తిత్వాన్ని, ఆయన భారత దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. చివరిగా పోలుకొండ సాయి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# తునిలో ఘనంగా అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దివ్య**



**తుని (మనసులో మాట) ఏప్రియల్ 14.** అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విఫ్ యనమల మంచి ఆలోచనకు కార్యరూపం ఇవ్వబోతున్నారు.తుని పట్టణంలో జరిగిన న్యాయకోవిధుడు ,వివక్షత లేని సమసమాజం స్థాపనకు అలుపెరుగని కృషీ వలుడు భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పిస్తూ తుని నియోజకవర్గంలో నలు దిశలా ఉన్న అంబేద్కర్ విగ్రహాలు పాడవకుండా షెల్టర్లు నిర్మిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆదేశాలతో తుని నియోజకవర్గ కూటమి దళిత నేతల ఆధ్వర్యంలో తుని పట్టణంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.స్థానిక గొల్ల అప్పారావు సెంటర్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్యకు తుని నియోజకవర్గ దళిత సోదర సోదరీ మణులు ఘన స్వాగతం పలికారు.ఇక్కడ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత నేతలతో కలిసి పూల మాలలు వేసి నివాళి అర్పించిన ఆమె,అనంతరం కూరపాటి రఘు అద్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభకు హాజరైయ్యారు.దళిత నేతలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య భారత రాజ్యాంగానికి కట్టబడి సమసమాజం కోసం కృషి చేస్తామని అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని అదే స్పూర్తితో పనిచేస్తామని సైనికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరము యనమల కుటుంబం భారీ అన్న సమారాధన నిర్వహించారు. కూరపాటి రఘు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో దళిత నేతలు లంక సునీల్ రాజు కూరపాటి రఘు ,బోడపాటి శ్రీను సాకా సుభద్ర రావు,జువ్వల సత్తిబాబు, సిద్ధాంతపు సత్తిబాబు, పెదపూడి గవరయ్య,తుమ్మలపల్లి నాని బోడపాటి అప్పారావు, గూటాల అప్పారావు, డేగల నాగర్జున ,తాటిక సురేష్ బోడపాటి నాగమణి, వారా జ్యోతి, నెలపర్తి సత్యవతి ,జనసేన దీన జనసేన శివ ,బోడపాటి కిరణ్ జల్లు వాసు, ఆరుగుల నూకరాజు, దేవరకొండ గౌరీ శంకర్, జి లక్ష్మణ్ కాలమహార్ ,జుత్తుక విజయ్,ఆరుగుల కృష్ణ బోడపాటి శిరీష.మట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల కోసం చట్టాలు తీసుకొచ్చిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ది

**- వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు కాపారపు రత్నకుమారి**



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 14..** మహిళా హక్కుల కోసం చట్టాలు తీసుకొచ్చి సమాన హక్కుల కోసం పోరాటం చేశారని వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు కాపారపు రత్నకుమారి అన్నారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, పాత కొట్టాం గ్రామంలో మాజీ సర్పంచ్ తోలెం రాజులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ కార్మికుల పని సమయాన్ని 12 గంటల నుండి 8 గంటలకు తగ్గించారని, మహిళలకు ఓటు హక్కు కల్పించారని, రాజ్యాంగాన్ని నిర్మించి అందులో దళిత హక్కులు పొందుపరిచారని, పేద బలహీనవర్గాల కోసం పనిచేసి, జీవితమంతా పోరాటం చేస్తూ, కుల వివక్షను తొలగించడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, దళితులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జీవితం యువత కు స్ఫూర్తిదాయకం

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 14..** బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం నేటి తరం యువత కు స్ఫూర్తి కావాలనీ మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట కరాచీ సెంటర్ లో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు లో వైసిపి నేతలు తోట పృథ్వీ రాజ్, రెడ్డి రాధాకృష్ణ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి భారతీయులు మనసులో అంబేద్కర్ నిలిచి ఉంటారని పేర్కొన్నారు.పేద వర్గాలకు చేయూత ఇచ్చే రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులని కొనియాడారు.తొలుత కరాచీ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కౌన్సిలర్స్ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అసమానతలు తొలగాలి

### - సమానత్వమే అంబేద్కర్ ఆశయం



**మండపేట( మనసులో మాట ) ఏప్రిల్ 14..** సమాజంలో అసమానతలు పూర్తిగా తొలగిపోవాలని సమానత్వమే డాక్టర్ బి అర్ అంబేద్కర్ ఆశయం అని మండపేట టౌన్ సి ఐ సురేష్ అన్నారు. మండపేట పట్టణ 11వ వార్డు న్యూకాలనీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జై భీమ్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీఐ అంబేద్కర్ జయంతి కేక్ కట్ చేసి హాజరైన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. జాతి కుల మత భేదాలు లేకుండా జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టీడీపీ ఇంచార్జ్ కొవ్వాడ అప్పన్నబాబు, పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లి గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ జానిపల్లి సురేష్, గుండుపల్లి చంద్రశేఖర్, పిట్టా శేఖర్, కొల్లాటి ప్రసాద్, పాలపర్తి శ్రీను, బెండల వెంకన్న, పల్లి రవి, వాడా ప్రసాద్ రావు, గుండు తాతరాజు, గ్రంధి శ్రీను, నేరేడుమిల్లి సత్యనారాయణ, బూసి సురేష్, వి. రాజేష్, వినకోట రాజేష్, పిట్టా అర్జున్, నూకతట్టు కిషోర్, దండిగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

### - 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపుదలే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. స్థానిక కోటిపల్లి బస్టాండు వద్ద అగ్నిమాపక కేంద్రంలో 'అగ్నిమాపక వారోత్సవాలు' ప్రారంభోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి గంధం సునీత హాజరై ముందుగా అగ్నిమాపక సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి అగ్నిమాపక ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో వినియోగించే పరికరాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పాంప్లెట్లు, వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం అగ్నిమాపక వాహనాల ర్యాలీనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం అని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గృహాలు, విద్యా సంస్థలు, కార్యాలయాల్లో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన- అగ్నిమాపక అధికారి సీహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. వారోత్సవాల్లో భాగంగా నేటి (బుధవారం) ఉదయం 10 గంటలకు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, వై జంక్షన్ నుండి ఆర్యాపురం అగ్నిమాపక కేంద్రం వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించనున్నట్లు డీఎఫ్ఓ మార్టిన్ లూథర్ కింగ్ తెలిపారు. ఈ ర్యాలీలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, కళాశాలల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొననున్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని భద్రతా నియమాలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి గంధం సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా విపత్తు స్పందన- అగ్నిమాపక అధికారి సీహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అగ్నిమాపక అవగాహనా ర్యాలీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వీటీ కళాశాల, రాజీవ్ గాంధీ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# కిమ్స్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అమలాపురం మనసులోమాట ఏప్రిల్14:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలను కిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కిమ్స్ ఎండి రవికిరణ్ వర్మ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్తగా డా. అంబేద్కర్ దేశానికి చేసిన సేవను గుర్తుచేశారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే భారతదేశం వైవిధ్యంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు మన దేశ పురోగతిలో భాగస్వాములం కాగలమని రవి కిరణ్ వర్మ పేర్కొన్నారు. అనంతరం కిమ్స్ వైస్ ప్రెసిడెంట్ మోహన రాజు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య ప్రాముఖ్యతలను బలంగా ప్రతిపాదించిన మహనీయుడని అన్నారు. ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య, మెడికల్ డైరెక్టర్ డా.హరి కిరణ్ వర్మ , సి.ఏ.ఓ. రఘు , మానవ వనరుల జి.ఎం. రాధా మనోహర్ , విజిలెన్సు మరియు సెక్యూరిటీ జి.ఎం. కిరణ్ కిమ్స్ వైద్యులు, వైద్య విద్యార్థులు సిబ్బంది పాల్గొని డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# బడుగు బలహీన వర్గాలకు సీఎంఆర్ఎఫ్ అండ

### - రూ. లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి అందించిన మంత్రి



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 14..** రామచంద్రపురం నియోజకవర్గా నికి చెందిన ఒక కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కీలక పాత్ర పోషించారు. ఆయన సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్.ఓ.సి లక్ష రూపాయలు మంజూరు చేయబడింది. ఈ మేరకు, 13-04-2026 తేదీతో విడుదలైన అధికారిక లేఖ ప్రకారం కాజులూరు మండలం ఉప్పు మిల్లి గ్రామానికి చెందిన చెందిన యాళ్ల దయ వీర శణ్ముఖ్‌కు(2 సంవత్సరాలు) వైద్య చికిత్స కోసం కిమ్స్ కోనసీమ ఆసుపత్రిలో అవసరమైన చికిత్స అందించేందుకు మంత్రి సుభాష్ కృషి చేశారు. తద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. రోగికి తక్షణ చికిత్స అందించడంతో పాటు, చికిత్స పూర్తయ్యిన తరువాత 90 రోజుల లోపు సంబంధిత బిల్లులు సమర్పించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. బిల్లులు పరిశీలించిన అనంతరం సంబంధిత మొత్తాన్ని విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలకు ఉపశమనం లభిస్తోందని తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఆపత్కాలంలో ఆదుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు బాధిత కుమారుని తండ్రి యాళ్ల వీరన్న, తల్లి వీర బిందులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వనము వీర బ్రహ్మం ఎంపీటీసీ సభ్యుడు కోప్పిశెట్టి కృష్ణమూర్తి ఆర్యవటం సహకార సంఘం అధ్యక్షుడు కోట తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో ఘనంగా
# అగ్నిమాపక వారోత్సవాలు

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 14..** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ వారి అగ్నిమాపక వారోత్సవాల జగ్గంపేటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రంలో మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి, సిబ్బంది మరియు ముఖ్య అతిథి జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుపతి రావు పాల్గొని వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
తదుపరి ముఖ్య అతిథి చేతుల మీదుగా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథి, కేంద్ర అధికారి మరియు సిబ్బంది కలిసి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వాహనంతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.అలాగే జన సమూహం ఎక్కువగా ఉండే జగ్గంపేట బస్ స్టాండ్ వద్ద కరపత్రాలను పంచుతూ ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## కోటనందూరులో ఘనంగా అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



**కోటనందూరు (మనసులో మాట )ఏప్రిల్ 14..** కోటనందూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి. జై భీమ్ యూత్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, బోడపాటి సత్యనారాయణ, ఎస్సై టి రామకృష్ణ, వెలగా వెంకటకృష్ణాజీ, కొరుప్రోలు కృష్ణ అతిథులు పాల్గొన్నారు. మొదటిగా ఆహ్వానితులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరము ఎస్సై టి రామకృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్య ద్వారానే మనిషి ఏదైనా సాధించవచ్చని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిరూపించారని, సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ అహర్నిశలు కృషి చేశారని, దేశానికి రాజ్యాంగము రాసి అందించి దిశానిర్దేశం చేశారని, ఆయన ఆశయాలు ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,జీవితంలో పైకి రావాలంటే ఏదో ఒక గోల్ పెట్టుకుని సాధించడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నాని బాబు, ఏనుగుపల్లి రాజు, దండా నూకరాజు, మూరా దేవదానం, నందిక జాన్ విక్టర్, నందిక పెద సత్యనారాయణ, మేడికొండ నూకరాజు, చింతల రమేష్,బడుగు రాజేష్ కుమార్, గాడి ప్రసాద్,ఏనుగు పల్లి చిన్నయమ్మ,గంటా అమ్మాజీ,జై భీమ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఏలూరు, ఏప్రిల్, 14(మనసులో మాట)..** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన దార్శనికుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , జేసీ అభిషేక్ గౌడ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ రాజ్యాంగంలో మనందరికీ కల్పించిన హక్కులేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్య ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అంబేద్కర్ జీవితం ఒక ఉదాహరణనన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగాన్ని రచించే అవకాశాన్ని విద్యద్వారా ఆయన దక్కించుకున్నారన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ సమాజంలో ఏ కులానికో, మతానికో చెందినవారు కాదని, అంబేద్కర్ అందరివాడని, ప్రతీ ఒక్కరి స్వేచ్ఛగా జీవించాలన్నది ఆయన అభిమతమన్నారు. మహిళలకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించేందుకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్, డిఆర్డిఏ ద్వారా మహిళలకు 13. 64 కోట్ల రూపాయల రుణాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అందజేశారు.

# కాకినాడ లోని జేఎన్టీయూకేలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 14..** కాకినాడ లోని జెఎన్టియుకె ప్రాంగణంలో మంగళవారం భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెఎన్టియుకెలోని యుసిఇకె ప్రిన్సిపాల్ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద నిర్వహించిన డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలకు గౌరవనీయులైన ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, రెక్టార్ ప్రొ.పి. సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్. శ్రీనివాసరావు, అధికారులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం యూనివర్సిటీ సెనేట్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో జెఎన్టియుకె ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓఎస్ ప్రొ.డి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, డా.బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి అపారమైనది. ఆయన ఆలోచనలు ప్రతి యువతకు ప్రేరణగా నిలుస్తాయి. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన నిరూపించారు. ప్రతి విద్యార్థి ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలి. సమాజంలో అసమానతలను తొలగించడం మనందరి బాధ్యత. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రతి వ్యక్తి జీవితంలో ప్రతిభ కీలకమైనదని, పట్టుదలతో దానిని అభివృద్ధి చేసుకోవాలని, అలాగే సమయపాలనను కచ్చితంగా పాటించడం విజయానికి మూలాధారం. యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి అని తెలిపారు.

రెక్టార్ ప్రొ.పి.సుబ్బారావు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అనేక కష్టాలను ఎదుర్కొని ఉన్నత స్థాయిని సాధించిన గొప్ప స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది. ఆయన విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత అనన్యం. అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. యువత ఆయన సిద్ధాంతాలను అనుసరించి సమాజానికి ఉపయోగపడాలి. సమానత్వం, న్యాయం అనే విలువలను కాపాడాలి. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలను పెంపొందించుకోవాలి. అప్పుడు మాత్రమే సమాజంలో స్థిరమైన మార్పు వస్తుంది అని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ, డా. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి బలమైన పునాది. ప్రతి పౌరుడు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలి. ఆయన చూపిన మార్గం సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుంది. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడం మనందరి కర్తవ్యము. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు మనమందరం కృషి చేయాలి. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- నివాళి అర్పించిన సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్**



**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్, అంబేద్కర్ విజ్ఞాన భవన్ లో గల అంబేద్కర్ విగ్రహానికి సిటింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దినేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, పండు సిద్దార్థ కుమార్, నామాడి అప్పారావు, గిడ్డి బలరాం, తిరుకోటి నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు గ్రామాలకు చెందిన నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. తొలత యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా అంబేద్కర్ సర్కిల్ లో గల విగ్రహానికి పూలమాలలు వేశారు. అంబేద్కర్ నగర్, భీమ్ నగర్, ఫరంపేట, దరియాలతిప్ప, కనకాలపేట, వికాస్ నగర్, దొమ్మేటిపేట, మెట్టకూరు రమాబాయి నగర్, ఆదిఆంధ్రపేట తదితర గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహానికి గొల్లపల్లి పూలమాలలు వేశారు. యానాంలోని ఆయా గ్రామాల్లోని అలాగే అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల, డ్రీమ్స్ హైస్కూలు, చైల్డ్ లైన్, ప్రభుత్వ ఐటీఐ తదితర సంస్థలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

# కొత్తపల్లిలో దిండి ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 14 :** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో సీనియర్ టిడిపి నాయకుడు దిండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలుచోట్ల భారత రాజ్యాంగ రూపకర్త 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని కూటమి మహిళ టిడిపి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు దిండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, సమ సమాజ స్థాపకుడు భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్..అంబేద్కర్ అన్నారు. అనంతరం పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్స్ పంచి అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల దివ్యాంగుల అధ్యక్షుడు అడబాల సింగరయ్య, దిండి సూరిబాబు, బలాస ప్రకాశం, జనసేన నాయకులు వడ్డే ఆనంద్, దీపు, తమ్మారావు, ఏసు, సుభాషిని, కొత్తపల్లి అంబేద్కర్ యువత పాల్గొన్నారు.